


నేటి దినపత్రిక **సూర్య** www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

పేజీలు 8

శుక్రవారం | 20 ఫిబ్రవరి 2026


## హెచ్ఆర్సీసిఐ ఎన్జీఓస్ జిల్లా చైర్మెన్‌గా గొల్లపూడి మహేష్ బాబు




**కడప టౌన్, మేజర్ న్యూస్ :** మానవ హక్కుల పరిరక్షణ సంస్థ కడప జిల్లా ఎన్జీవోస్ జిల్లా చైర్మన్‌గా ప్రొద్దుటూరుకు చెందిన గొల్లపూడి మహేష్ బాబును ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు సింగమాల వెంకట రమణయ్య నియమించారు ఈ మేరకు నగరంలోని మానవ హక్కుల పరిక్షణ సంస్థ కార్యాలయంలో గురువారం నియామక పత్రం అందజేశారు ఈ సంధర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ వైయస్సార్ కడప జిల్లా ఎన్జీవో జిల్లా చైర్మన్ గా తనను నియమించిన జాతీయ చైర్మన్ ఎస్వి రమణయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు తన నియామకానికి సహకరించిన మానవ హక్కుల పరిరక్షణ సంస్థ బోర్డ్ డైరెక్టర్ దొరసానిపల్లి చెన్నయ్య కు కృతజ్ఞతలు తెలిపారు మానవ హక్కుల పరిక్షణ కోసం తనవంతుగా నిరంతరం పనిచేస్తానని తెలిపారు ఎవరికైనా మానవ హక్కులకు భంగం వాటిల్లితే తనను సంప్రదిస్తే వారికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎన్జీవోల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు విధి నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ద్వారా వాటి పరిష్కారానికి పాటుపడతానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ఆర్సీసిఐ బోర్డు డైరెక్టర్ దొరసానిపల్లె చెన్నయ్య పాల్గొన్నారు.

# కేరాఫ్ కబ్జా...

## భూకబ్జాలకు నిలయంగా పెనగలూరు మండలం

- ఆక్రమణ గురవుతున్న ప్రభుత్వ భూములు
- ఇష్టారాజ్యంగా అక్రమార్కులు ఆక్రమణ
- చూద్దాం చేద్దాం అంటూ అధికారుల కాలయాపన,,
- రాత్రి చదును, చూసుకో అదును,,




**పెనగలూరు మేజర్ న్యూస్ :** పెనగలూరు మండలంలో విచ్చల విడిగా కబ్జాలు జరుగుతున్న ప్రభుత్వ భూమి కనిపిస్తేచాలు గద్దలులాగా అక్రమార్కులు వాలిపోతున్నారు. రైల్వే కోడూరు నియోజక వర్గంలో కబ్జాకు కేరాఫ్ అడ్రస్‌గా పెనగలూరు మండలం నిలుస్తుంది. విలువైన ప్రభుత్వం భూమి అన్నాక్రతాము అవుతున్న రెవెన్యూ అధికారులు ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కి అనే రీతిలో వ్యవహరిస్తూ ఉండడంతో ఇష్టారాజ్యంగా ఆక్రమణలు కొనసాగుతున్నాయి. స్థానికులు కబ్జా జరుగుతుంది అని తెలియజేసిన కనీసం వాటి పై చర్యలు తీసుకునే పరిస్థితి లేకపోవడం,ఉన్నత అధికారులు దాదాపు 100 కిలో.మీటర్ల అవతల ఉండడంతో కబ్జాదారులకు మంచి అవకాశంగా పెనగలూరు మండలం మారిందని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇలా మండలవ్యాప్తంగా చెరువులు, కాలువలు కుంటలు,కొండలు సైతం విచ్చలవిడిగా మండల వ్యాప్తంగా కబ్జాలు జరుగుతున్న మిగతా 2లో



## గౌస్ లాజం ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శెట్టిపలి, రెడ్యం

**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు మండలం, వనిపెంట గ్రామంలో పవిత్ర రంజాన్ నెల ప్రారంభ శుభవేళ వైయస్సార్ సిపి నేత, సర్పంచ్ షేక్ గౌస్ లాజం స్వగృహంలో గురువారం రాత్రి ముస్లిం, హిందువులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైయస్సార్ సిపి నేత, సర్పంచ్ షేక్ గౌస్ లాజం ఆహ్వానం మేరకు మాజీ శాసనసభ్యుడు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి, హజ్ కమిటీ మాజీ చైర్మన్ గౌస్ లాజం, వైయస్సార్ సిపి మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు మదీనా దస్తగిరి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి,రెడ్యశీ మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ అవతరించిన మహోన్నత రంజాన్ మాస ప్రారంభ సందర్భంగా జరిగే ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఈ పవిత్ర మాసంలో సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించి, ప్రతి ఇంట ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రఘురాం రెడ్డి,రెడ్యశీ రంజాన్ ప్రారంభం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనిపెంట ఎంపిటిసి ఖాజీపేట ఇర్షాద్, మైదుకూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షరీఫ్, వైయస్సార్ సిపి మైదుకూరు మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, మైదుకూరు సింగల్ విండో మాజీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మూలె భరత్ రెడ్డి, ఇడగొట్టు శేషు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

- స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా తగిన ప్రణాళికలు రూపొందించాలి
- మహిళా భద్రత, గంజా నిర్మూలనకు, రోడ్డు భద్రతకు అత్యధిక ప్రాధాన్యత
- ప్రొద్దుటూరు సబ్ డివిజన్ నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ దిశా నిర్దేశం




**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** మహిళా భద్రత కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఈవ్ టీజింగ్, మహిళలు, చిన్నారులపై నేరాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రొద్దుటూరు సబ్ డివిజన్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత మిగతా 2లో



## చర్మ కార్మికులకు ప్రభుత్వమే ఇంటి పట్టాలు మంజూరు చెయ్యాలి

### -దళిత ప్రజా సంఘాల జేఏసీ డిమాండ్

**కడప టౌన్, మేజర్ న్యూస్:** చర్మ కార్మికులకు కేటాయించిన స్థలాన్ని తిరిగి వారికి ప్రభుత్వమే ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇచ్చేంతవరకు పోరాటం యస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్,ఎన్ రాజా, దళిత భూసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దులపల్లి ఓబులపతి,ఎమ్మార్పీఎస్ ఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు కొట్టం సుబ్బారావు తెలిపారు. గురువారం నగరంలోని బాలాజీ నగర్ లో వారు విలేకరులతో మాట్లాడుతూ నగరంలోని చెమ్మిమియాపేట బాలాజీ నగర్ పంచాయతీలోని సర్వే నంబర్ 601, నందు మిగతా 2లో



సూర్య www.suryaa.com



## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి రూ 30వేలు విరాళం..



పెద్ద తిప్పసముద్రం, మేజర్ న్యూస్: పిటియం మండలం సంపతి కోట గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం అలాగే ఆలయంలో జరుగునున్న విగ్రహ ప్రతిష్ట సంబంధించి తన వంతు సహాయంగా స్థానిక వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షులు మాచిరెడ్డి ఉమా శంకర్ రెడ్డి రూ 30.000 వేల రూపాయలను విరాళంగా అందజేసినట్లు ఆయన తెలిపారు.చౌడేశ్వరి దేవి ఆలయం అర్చకులు పూజారి కు సంపతి కోట వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షుడు మాచిరెడ్డి ఉమాశంకర్ రెడ్డి రూ.30వేలు నగదు రూపంలో అందజేసినట్లు ఆయన తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో గల గుడి ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ దైవ భక్తితో ముందుకు రావాలని తమకు తోచిన సహాయ సహకారాలు అందించాలని అదేవిధంగా శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాచిరెడ్డి ఉమా శంకర్ రెడ్డి పేర్కొన్నారు.

## త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**(మొదటి పేజీ తరువాయి)**వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు వీలుగా ఇప్పటినుండే తగిన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. . ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడినవారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తీవ్రమైన నేరాలు, దొంగతనాల కేసులను సమీక్షించి దర్యాప్తు త్వరితగతిన జరిగేలా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. చోరీలు జరగకుండా గస్తీ పెంచాలని, చోరీ కేసుల్లో సొత్తును రికవరీ చేయాలని ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్‌పై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఉక్కుపాదం మోపాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి సూచించారు. ఓవర్ స్పీడింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేసే వారిపై ఎం.వి యాక్ట్ మేరకు కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా రోడ్లపై అడ్డంగా వాహనాలు నిలిపి ఉంచితే సీజ్ చేసి స్టేషన్ కు తరలించాలని, జరిమానా విధించాలని ఆదేశించారు. సోషల్ మీడియా లో మహిళలు, బాలికలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత గడువులోగా, చట్ట పరిధిలో పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, ఆలయాలు, మసీదులు, చర్చిలలో ఏ.పి పబ్లిక్ సేఫ్టీ మెజర్స్ యాక్ట్ మేరకు సిసిటివి కెమెరాలు అమర్చుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత కమిటీ సభ్యులతో మాట్లాడి త్వరితగతిన అమర్చుకునేలా చూడాలన్నారు. నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ప్రొద్దుటూరు ఎ.ఎస్.పి విబు కృష్ణ, ప్రొద్దుటూరు సబ్ డివిజన్‌లోని సి.ఐలు, ఎస్.ఐలు, పాల్గొన్నారు.

## బోటి మీద పల్లెలో రైతు మీద ఎలుగు బంటి దాడి,

### -భయాందోళనలతో అమాయక రైతులు.



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలంలోని బోటి మీద పల్లెలో గురువారం రైల్వే బ్రిడ్జి వద్ద దారిన పోతా ఉండే రైతు మీద ఒక్కసారిగా రైతు మీద కలబడి దాని గోళ్ల తో కాలు గాయపరిచి, గట్టిగా కేకలు వేయడంతో చెట్లు పొదల్లోకి వెళ్ళిందని స్థానికులు తెలిపారు.ప్రతి దినం ఏదో ఒక ప్రాంతంలో తిరుగుతున్నాయని, వాటి ద్వారా ఎవరికి ప్రాణ నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.ఇకనైనా ఫారెస్ట్ అధికారులు వాటి గురించి ఏదో ఒక రూపాన చొరవ చూపి, ప్రాణాలను కాపాడే విధంగా తగు జాగ్రత్తలు వహించి పల్లెలో ఉన్న ప్రజలను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని వారు తెలియజేస్తున్నారు.

## కేరాఫ్ కబ్జా,,



**(మొదటి పేజీ తరువాయి)** వీటిపై అధికారుల చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందనీ పలువురు తెలియజేస్తున్నారు. బుధవారం రాత్రి వెలగచర్ల గ్రామంలో రెవెన్యూ గ్రామంలో ఇష్టారాజ్యంగా కబ్జాలు చేయడం చూస్తుంటే పెనగలూరులో ప్రభుత్వ భూములకు ఎటువంటి భద్రతా లేదని అర్థమవుతుందని, రాత్రులు చదును చేసి,సెలవు రోజుల్లో చెట్లు నాటడం పరిపాటిగా మారింది.మరి దున్నే వాడిదే భూమి అన్నట్లు ఆక్రమణ చేసే వారిదే ప్రభుత్వ భూమి అన్నట్లు పెనమలూరు లో పరిస్థితి తయారయింది. ఇకనైనా ఉన్నతాధికారులు పెనగలూరు మండలం వైపు చూడకుంటే పెనగలూరు మండలంలో ప్రభుత్వ భూమి కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని,కావున ఉన్నతాధికారులు మండలంపై దృష్టి సాధించి మండలంలో జరుగుతున్న కబ్జాలు అడ్డుకొని కబ్జాదారులకు అండగా నిలబడే వారిపై చర్యలు తీసుకోవాలని ఇది మండలంలోని రెవెన్యూ అధికారుల వైఫల్యం లేక ప్రణాళిక బద్ధమైన భూ దందాన అనేదానిపై విచారణ జరిపి మరి ఎక్కడ మండలంలో కబ్జా జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఉన్నత అధికారులను కోరుతున్నారు.

**కేసుల నమోదుకు ప్రయత్నిస్తున్నాం : తహసీల్దార్ అమరేశ్వరీ**

మండలంలో రాత్రి వేళల్లో కబ్జాలు చేస్తున్నారని, ఇప్పటికే కొన్ని కబ్జాలలో ఎఫ్ఐఆర్లు కట్టిన చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుందని, కబ్జా చేసే వారిపై కేసులు నమోదు చేయమంటే కేసులు నమోదులో ఇబ్బందులు కలుగుతున్నాయని, వెలగచర్లలో జరిగిన కబ్జాకు సంబంధించి జెసిబి ఓనర్ అందుబాటులో లేరని, ఎవరు కబ్జా చేశారు కచ్చిత ఆధారాలు లేవని, తప్పనిసరిగా కబ్జాలు అరికట్టి చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ అమరేశ్వరీ తెలియజేశారు.

## చర్మ కార్మికులకు ప్రభుత్వమే ఇంటి పట్టాలు మంజూరు చెయ్యాలి

**(మొదటి పేజీ తరువాయి)**24.70 ఏకరాల భూమిని ఇవ్వడం జరిగిందన్నారు.అప్పటిలో 44, సభ్యులకు చర్మ కార్మికులైన వారి ఇంటి స్థలాలకు గాను కేటాయించడం జరిగింది. 2004 లో కడప జిల్లాకు బుగ్గ వంక వరదల కారణంగా తోలు శుద్ధి ఇండస్ట్రీ కూలిపోవడం జరిగినది. తరువాత తర్వాత కాలంలో ఆ స్థలాన్ని భూ బకాసురులు,కబ్జా కోరులు అప్పటి అధికార రాజకీయ పలుకుబడితో మాదిగ చర్మకారులకు సంబంధించిన స్థలాన్ని ఆక్రమించుకోవడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ అక్రమములను గుర్తించిన ప్రజా సంఘాలు ఉద్యమకారులు మాదిగ చైతన్య ఉద్యమకారులు ఇప్పటివరకు వివిధ రూపాల్లో పోరాటాలు, ఉద్యమాలు చేస్తూనే ఉన్నామని ఓ పక్క మా ఉద్యమాలు మా పోరాటాలు మేము చేస్తా ఉంటే మరోపక్క గుట్టు చప్పుడు కాకుండా స్థలాన్ని కొంత భాగం విక్రయించుకుంటున్నారు. విక్రయించుకున్న క్రమంలో అక్కడ లోకల్ గా నరసయ్య వెళ్లి అడిగితే అతనిని చంపుతాము మళ్లీ బెదిరింపులకు భయభ్రాంతులకు గురి చేస్తున్న పరిస్థితి అని వారు తెలిపారు ఇప్పటికైనా అధికార పార్టీ ఎమ్మెల్యే మాధవి,జిల్లా కలెక్టర్,ఆర్డీవో, ఎమ్మార్వో ఈ స్థలాన్ని పరిశీలించి అర్హులైన చర్మ కార్మికులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొడమాలపల్లి వెంకట సుబ్బయ్య,ప్రధాన కార్యదర్శి పైయింటి సునీల్, జిల్లా ఉపాధ్యక్షులు కనకరాజు, నరసయ్య,శంకర్ ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రసూల్ పల్లి వెంకటసుబ్బయ్య,నాగార్జున, నాగేంద్ర, సుబ్బయ్య,కృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు

## హార్సిలీహిల్స్ నందు ఎన్.డి.ఆర్.ఎఫ్,ఫారెస్ట్ అధికారుల మాక్ డ్రిల్





బి.కొత్తకోట,మేజర్ న్యూస్: హార్సిలీహిల్స్ అటవీ ప్రాంతంలో గురువారం ఎన్.డి.ఆర్.ఎఫ్,ఎస్.డి ఆర్.ఎఫ్,ఫారెస్ట్ అధికారులు సంయుక్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు.హార్సిలీహిల్స్ దిగువ అటవీ ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో అగ్నికి అడవులు ఆహుతి అయినపుడు ఎలా ఎదుర్కోవాలో మాక్ డ్రిల్ ద్వారా ఈ బృందాలు తెలియజేశాయి.సబ్ డి.ఎఫ్.ఓ శ్రీనివాసులు,జయప్రసాద్ రావు రేంజ్ ఆఫీసర్ మదనపల్లె,పద్మావతి సబ్ కలెక్టర్ తిరుపతి,పవన్ యాదవ్ అసిస్టెంట్ కమాండ్ ఎన్.డి.ఆర్.ఎఫ్,శ్రీనివాసులు సీఐ,ఎన్.డి.ఆర్.ఎఫ్ తదితర అధికారులు ఆధ్వర్యంలో ఈ మాక్ డ్రిల్ జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ ప్రాంతానికి ఆనుకొని నివాసం ఉంటున్న ప్రజలు అడవులకు నిప్పు పెట్టడం ద్వారా అడవులు నాశనం అవడం,వర్షాలు పడకపోవడంతో పంటలను కోల్పోవాల్సి వస్తుందని అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎక్కువ మోతాదులో వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఎలా తెలుసుకోవచ్చో డ్రోన్ ద్వారా తెలుసుకొని ఎలా ఎదుర్కోవాలో తెలియజేయడమే ఈ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

# భార్య చేతిలో భర్త దారుణ హత్య...

### -వేధింపులే కారణంగా తెలుస్తోంది..

### -కేసు నమోదు చేసిన పెండ్లిమర్రి పోలీసులు..



**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్:** మండలానికి చెందిన నల్లయ్య గారి పల్లె గ్రామంలో బుధవారం రాత్రి 8:30 ప్రాంతంలో దారుణ ఘటన చోటుచేసుకుంది... వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన మృతుడు సిద్ధారెడ్డి భార్యపై అనుమానంతో ప్రతిరోజు మద్యం తాగి వేదిస్తున్నట్లు తెలుస్తోంది.. ఈ వేధింపులకు తట్టుకోలేని భార్య సుహాసిని సహనం కోల్పోయి భర్త గొంతు పై గొడ్డలితో నరికినట్లు సమాచారం.విషయం తెలుసుకున్న పెండ్లిమర్రి సీఐ చల్లని దొర,, ఎస్సై తులసి నాగప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి నట్లు తెలిపారు...

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి శోభాయాత్ర

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి శోభాయాత్ర ను ఎంతో ఘనంగా నిర్వహించారు. శోభయాత్ర పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి మలకత్తువ వద్ద ఉన్న అభయ ఆంజనేయస్వామి గుడి వరకు డీజే, నృత్యాలు, కోలాటాలతో ఎంతో ఆహ్లాదకరంగా సాగింది. ఈ కార్యక్రమానికి పూజ్య ఆచార్య అభినవ శ్రీ శంకరానంద స్వామీజీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. యాత్రలో నడుస్తూ రోడ్డు ఇరువైపులా ఉన్న ప్రజలను ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ పరిరక్షణ కొరకు తమ జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు చత్రపతి శివాజీ ని ప్రతి హిందువు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. హిందువుగా పుట్టిన వారు హిందువుగానే జీవించాలని అలాగే మన సనాతన ధర్మం చాలా గొప్పదన్నారు. శివాజీ వేషధారణలో తెల్లటి గుర్రం పై కూర్చుని ప్రజలకు అభివాదం చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా కనిపించారు. చిన్నపిల్లలు కోలాటాన్ని చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ సుప్రజ, శివాజీ సంఘం సభ్యులు గైక్వాడ ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గాజులపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## మార్చి మొదటివారంలో పదో తరగతి హాల్ టికెట్లు

**పీలేరు మేజర్ న్యూస్:** పదో తరగతి పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లు మార్చి మొదటి వారంలో విడుదల చేయనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు కేవీ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వెబ్సైట్తో పాటు లీప్ యాప్, మన మిత్ర వాట్సప్ నంబరులోనూ అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.విద్యార్థుల పేర్లు, ఇంటి పేర్లు, పుట్టిన తేదీ లాంటి తప్పులు ఉంటే వచ్చే నెలలో సవరణకు అవకాశంకల్పిస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మార్కుల మెమోలు జారీ చేసే వరకు విద్యార్థుల వివరాలను సరిచేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## అంతా అస్తవ్యస్తం



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని శ్రీరామ హాల్ బైపాస్ రోడ్ పాత బస్టాండ్ సత్రం పాఠశాల వద్ద ట్రాఫిక్ సమస్యతో అంత అస్తవ్యస్తంగా మారింది. పాదచారులు వాహనాదారులు రోడ్డుకు అడ్డంగా వాహనాలు ఉంచడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతినిత్యం సాయంత్రం ఉదయం సమస్యలు తలెత్తుతున్నాయి. ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతూ ఉండడంతో వాహనాదారులు పాదా చారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎవరికైనా సంబంధిత శాఖ అధికారుల స్పందించి ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## జాతీయస్థాయి "పారా సిట్టింగ్ వాలీబాల్ "కు ఎంపికైన మాబు షరీఫ్






**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** ఈనెల 12వ తేదీ విశాఖపట్నంలో జరిగిన పారాసెట్టింగ్ వాలీబాల్ పోటీలలో కడప జిల్లా పోరమామిళ్ల మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మాబు షరీఫ్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయిలో ఈ నెల 25 నుండి 28 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములోని మీరట్ లో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన మాబు షరీఫ్ చిన్నతనంలోనే పోలియో బారిన పడి నిరాశకు లోను కాకుండా అకుంఠిత దీక్షతో ఈ స్థాయికి చేరడం అభినందనీయమని ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ పుల్లయ్య పేర్కొన్నారు. దాతలు స్పందించి ఆర్థికంగా సహాయం అందించి, నా లాంటి వారిని ప్రోత్సహించాలని షరీఫ్ కోరారు.

## జే.ఈ.ఈ మెయిన్స్‌లో రాష్ట్రస్థాయిలో మెరిసిన పీలేరు

### -వి.ఎస్.ఎన్ సిద్ధార్థ పూర్వ విద్యార్థులు



**పీలేరు మేజర్ న్యూస్ :** జేఈఈ మెయిన్స్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి మెరిసిన వి.ఎస్.ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థలు పూర్వ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది హైస్కూల్ దశలోనే వేయబడుతుందనే విషయాన్ని ఈ ఫలితాలు స్పష్టంగా నిరూపిస్తున్నాయి.జే.ఈ.ఈ మెయిన్స్‌లో అద్భుత ప్రతిభ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జే.ఈ.ఈ మైన్స్ పోటీ పరీక్షలో ఈ సంవత్సరం వి.ఎస్.ఎన్ సిద్ధార్థ పాఠశాల పూర్వ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించారు. ముఖ్యంగా శెట్టిపల్లి అన్విత రెడ్డి 99.915 శాతం మార్కులు సాధించి అందరి ప్రశంసలను అందుకుంది. ఆమె సాధించిన ఈ ప్రతిభ విద్యాసంస్థకు గర్వకారణంగా నిలిచింది.అన్విత రెడ్డి మాత్రమే కాకుండా మరో పది మంది పూర్వ విద్యార్థులు కూడా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. హైస్కూల్ విద్యను వి.ఎస్.ఎన్ సిద్ధార్థ పాఠశాలలో అభ్యసించిన ఈ విద్యార్థులు అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రముఖ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యను కొనసాగిస్తూ జే.ఈ.ఈ మెయిన్స్ వంటి కఠినమైన పరీక్షలో విజయాన్ని సాధించడం విశేషం.హైస్కూల్ విద్యకు ఉన్న ప్రాముఖ్యత విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, జ్ఞానానికి హైస్కూల్ దశ అత్యంత కీలకమైంది. ఈ దశలో అందించిన సమగ్ర బోధన, క్రమశిక్షణ, లక్ష్యసాధన దృక్పథం విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతాయి. వి.ఎస్.ఎన్ సిద్ధార్థ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, వ్యక్తిగత శ్రద్ధ, మానసిక ప్రోత్సాహం వంటి అంశాలు ఈ ఫలితాల వెనుక ప్రధాన కారణాలుగా నిలిచాయి.విద్యాసంస్థల అధినేత్రి అభినందనలు ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత్రి వి. మాధవి మాట్లాడుతూ హైస్కూల్ దశలో మా పాఠశాలలో విద్యనభ్యసించి, అనంతరం రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతూ జే.ఈ.ఈ మెయిన్స్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం ఎంతో ఆనందంగా ఉంది. ఇది మా ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల తల్లిదండ్రుల సహకారం ఫలితం అని పేర్కొన్నారు.ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అలాగే వారికి హైస్కూల్ స్థాయిలో బోధన అందించిన ఉపాధ్యాయులను ఆమె హృదయపూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు జాతీయస్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షించారు.వి.ఎస్.ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల పూర్వ విద్యార్థులు సాధించిన ఈ విజయాలు, నాణ్యమైన పాఠశాల విద్య ఎంత ముఖ్యమో మరోసారి నిరూపించాయి. క్రమబద్ధమైన శిక్షణ, దృఢసంకల్పం, సరైన మార్గదర్శకత్వం ఉంటే విద్యార్థులు ఏ స్థాయికైనా చేరగలరనే సందేశాన్ని ఈ ఫలితాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

## విద్యార్థుల్లో క్రీడా ప్రోత్సాహానికి పార్నపల్లిలో టేబుల్ టెన్నిస్ బోర్డు ప్రారంభం



**లింగాల మేజర్ న్యూస్ :**లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలో విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం పెంపొందించే లక్ష్యంతో గురువారం ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పార్నపల్లిలో టేబుల్ టెన్నిస్ బోర్డును ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణయ్య మరియు విశ్వనాథ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. పాఠశాలలో క్రీడా సదుపాయాల విస్తరణ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని ఆయన అన్నారు.వారు. ఈ టేబుల్ టెన్నిస్ బోర్డును పార్నపల్లి టిడిపి నాయకుడు ధనుంజయ నాయుడు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేయడం విద్యార్థులకు క్రీడా పోటీలకు గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా పట్టణ విద్యార్థుల మాదిరిగా క్రీడా అవకాశాలు పొందాలనే ఉద్దేశంతో ఈ సహకారం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు మాట్లాడుతూ, పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. టేబుల్ టెన్నిస్ వంటి ఇండోర్ క్రీడలు విద్యార్థుల్లో ఏకాగ్రత, చురుకుదనం, మానసిక సమతౌల్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కొత్త క్రీడా సదుపాయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పరికరాలు ఏర్పాటు చేసి విద్యార్థులను జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధం చేయాలని పాఠశాల సిబ్బంది సంకల్పం వ్యక్తం చేశారు. గ్రామీణ పాఠశాలల్లో ఇలాంటి సదుపాయాలు కల్పించడం ద్వారా విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీసి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదం అవుతుందని తెలిపారు.

## బాల్యవివాహాలను నిర్మూలిద్దాం

### - బాలికలపై జరిగే అత్యాచారాలపై ఉద్యమిద్దాం
### - ఎంపీడీవో సునీల్ కుమార్






**సంబేపల్లి మేజర్ న్యూస్:** 18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని బాల్యవివాహాల నిర్మూలన కొరకు కలిసికట్టుగా పనిచేసి బాల్యవివాహాలను నిర్మించాలని ఎంపీడీవో సునీల్ కుమార్ తెలిపారు. గురువారం సంబేపల్లిలోని ఎంపీడీవో కార్యాలయం నుండి బాల్య వివాహ విముక్తి రథం సమత గ్రామీణ విద్య అభివృద్ధి సంస్థ ద్వారా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బాలికలపై లైంగిక అత్యాచారాలు వంటి సాంఘిక దురాచారాలపై కలసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 21 సంవత్సరాలలోపు బాలుడికి 18 సంవత్సరాల లోపు బాలికకు వివాహం చేయడం చట్టనిత్యా నేరమని బెయిలు కానీ లభించని నేరమన్నారు. బాల్య వివాహం చేస్తే తల్లిదండ్రులకు,బంధువులకు, పాల్గొన్న వారికి,సహకరించిన వారికి శిక్ష తప్పదు అన్నారు. బాల్యవివాహం జరిపించే మతపెద్దలకు,పురోహితులకు, ఇమాములకు, చర్చి పాస్టర్లకు ఇది ఓ హెచ్చరిక అని తెలియజేశారు. బాల్య వివాహం చేసుకున్న మగ వ్యక్తికి,ఫోటోగ్రాఫర్ కి,తెలిసి ఆపలేకపోయిన అధికారులకు, మంగళ వాయిద్యాల వారికి, వంటవారికి,కళ్యాణ మండపం, షామియానా సప్లైస్ వారికి బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా లేదా రెండు విధించబడునని హెచ్చరించారు. భారత దేశం ఆధునిక ప్రపంచంలో ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ బాల్య వివాహాలు నేటికీ రోజు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. బాల్యవివాహాల వల్ల ఎంతమంది అమ్మాయిల జీవితాలు నాశనం అవుతున్నాయో తెలియజేశారు.వీటిని అరికట్టాలంటే బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలను అనర్థాలను ప్రజలకు తెలియజేయడం ద్వారానే నిర్మూలించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
20 ఫిబ్రవరి 2026

# కస్తూరిబా గాంధీ పాఠశాల బాలికలకు ఉచితంగా చలిదుప్పట్ల పంపిణీ




**కలసపాడు మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల లోని శాంతి ప్రేమ సేవా సమాజం ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో కలసపాడు లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు 249 మంది విద్యార్థినులకు ఉచితంగా చలి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్. గీతా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని చెట్లను కాపాడుకోవాలని అలా చేస్తే అవి మనం రక్షిస్తాయని అన్నారు. తోమాస్ రెడ్డి మాట్లాడుతూ బాగా చదివి ఉన్నత విలువలతో ముందుకు సాగాలని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే మనము అన్ని రంగాల్లో రాణించగలమని కావున పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత పాటిస్తామని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహా యసహకారాలుమాపాఠశాలకు అంద జేయాలని కోరుచున్నాము అన్నారు. ఈ కార్యక్ర మానికి శాంతి ప్రేమ సేవా సమాజం సెక్రటరీ గారైన చిత్త రాజశేఖర్ రెడ్డికి ఉపాధ్యాయులు హాజరైసంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వయోజనులు నూరు శాతం అక్షరాస్యత సాధించాలి



### జిల్లా వయోజన విద్య ఉప సంచాలకులు వెంకటసుబ్బారెడ్డి

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ :** వయోజనులను అక్షరాసులుగా చేయడమే ఉల్లాస్ కార్యక్రమ ముఖ్య లక్ష్యం అని జిల్లా వయోజన విద్య ఉప సంచాలకులు వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన బ్రహ్మంగారిమఠంలో ఎంపీడీఓ రామచంద్రారెడ్డి తో కలిసి ఉల్లాస్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం 2029 నాటికి వయోజనులు అందరిని అక్షరాసులుగా మార్చడమేనన్నారు. అక్షరాస్యతతో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, వాణిజ్య నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంచలనం వంటి జీవిత నైపుణ్యాలు నేర్పబడతాయని తెలిపారు. ఈనెల 28వ తేదీన ఎఫ్ ఎల్ఎన్ఏ ప్రీ ఫైనల్ పరీక్ష, మార్చి 29వ తేదీన ఎఫ్ ఎల్ ఎన్ ఏ ఫైనల్ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. అనం తరం వారు ఉల్లాస్ అక్షర ఆంధ్ర గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి నరసయ్య, వెలుగు ఏపిఎం సుబ్బరాయుడు, ఉపాధి ఏపీఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిరంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం స్కూల్ నందు గురువారం ఉదయం 11 గంటలకు మహారాష్ట్ర యోధులు, హిందూ ధర్మాన్ని దేశములోని నాలుదిశాలా వ్యాప్తి చేసి ప్రజల్లో ధైర్యాన్ని శత్రువులను ఎదుర్కొనేందుకు స్ఫూర్తి నింపిన హిందువుల ఆరాధ్య దైవం శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా శ్రీసరస్వతి శిశు మందిరం గౌరవ అధ్యక్షులు కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పెద్ది సుధాకర్, మరియు సంచాలిత సమితి కార్యదర్శి బోలా నారాయణ మరియు హెడ్మాస్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యములో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బద్వేలు మాజీ ఆర్యవైశ్య వార్తక సంఘము అధ్యక్షులు కుప్పం వెంకట సుబ్బారావు, ముఖ్య అతిథులుగా జి ఎన్ జువెలర్స్ అధినేత గానుగపెంట రమేష్ బాబు, రాజుగారివీధి వైయస్సార్‌పార్టీ వార్డ్ ఇంచార్జి, శ్రీ రామాలయం నిర్వాహకులు పూనిపర్తి అనిల్ కుమార్ రాజు, రేషన్ డీలర్స్ అసోసియేషన్ యూనియన్ నాయకులు భాషికాల నారాయణ, ప్రముఖ రెస్టారెంట్ నిర్వాహకులు గోగుల నరసింహ యాదవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగామాట్లాడుతూ హిందువులలో ఐకమత్యంలేని కారణం చేసి లక్షల భూభాగం కోల్పోయామని, ఎంతో ధనం, బంగారు ఆభరణాలు విధేశీయులు దండయాత్రలు చేసి స్రీల మానాప్రాణాలు దోచులున్నారని, ఎన్నో పవిత్ర ఆలయాలను, గొప్ప గొప్ప కట్టదాలను నెలకూలచ్చారని, మన సంసృతి, సంప్రదాయలని ఆరబ్బులు, మొగలులు, పోర్చుగేసువారు, హునులు, శకునులు, ప్రెంచ్ వారు, డచ్ వారు మొదలగు విధేశీయులు మనదేశందాడిచేసారనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమములో దాదా, చంద్ర, శివ, గణేష్, పుల్లయ్య, శ్రీ శిశు మందిరం మాతాజీలు సుజని, హైమావతి, సుగుణ,సుజాత,జ్ఞానప్రసన్న,చంద్రిక, సుమ, ప్రసన్న లక్ష్మి, రమణ పాల్గొనడం జరిగినది. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భముగా స్కూలు యాజమాన్యం పిల్లలకు మిఠాయిలు, చాకోలెట్స్ పంచిపెట్టారు



# మాజివర్తక సంఘం మాజీ అధ్యక్షుడు కేవీ సుబ్బారావుకి సన్మానం



**బద్వేల్ మేజర్ న్యూస్ :** కడప జిల్లా ఒంటిమిట్ట లో శ్రీ వాసవి కోదండరామస్వామి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కెవి సుబ్బారావు ను , వాసవి అన్నసత్రం అధ్యక్షులు బచ్చు రాజా, సెక్రటరీ సుంకు సిద్దయ్య టేజరర్ రామచంద్రయ్య, వైస్ ప్రెసిడెంట్ సుంకు చిన్న సిద్దయ్య, జాయింట్ క్యాషియర్ బింగు సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ కొప్పరపు గురు ప్రసాద్,ముచ్చెర్ల శేషయ్య తోపాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక శాలువాతో సత్కరించి వాసవి మాత అమ్మవారి మెమెంటోన్ అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసిన ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు లభిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు ఇందుకు నిదర్శనం ఒంటి మిట్టలోనూతనంగాప్రారంభించేఅన్న సత్రంకార్యక్రమానికి నన్ను ఆహ్వానించి సన్మానం చేయడం పట్ల వాసవి అమ్మవారు సేవలకు గుర్తింపు లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణానికి చెందినఅడ్వకేట్‌పత్తి నాగేంద్రప్రసాద్ తుమ్మలపెంట సురేష్‌బాబుసివి నాగేశ్వరరావు జొన్న లగడ్డ సుధాకర్ వస్త్రం తుమ్మలపెంట రామకృష్ణ సృజన్‌తో పాటు పలువురు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు, పలువురు కమిటీసభ్యులుప్రత్యేకశాలువాతో సత్కరించి వాసవిమాతఅమ్మవారిమెమెంటోన్ అందజేశారు,

# మండలంలో విరిసిన విద్యా కుసుమం



### శెట్టిపల్లి శ్రావణికు ఐఏఆర్ఐలో డాక్టరేట్ పట్టా

**రామాపురం, మేజర్‌న్యూస్;** మండలం లోని బండపల్లి పంచాయతీ వెంకటరెడ్డిగారిపల్లెలో విద్యకుసుమం వెల్లి విరిసినది. ఢిల్లీ విశ్వవిద్యాలయం నందు ప్రఖ్యాతిగాంచిన ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నుండి "దక్షిణ భారతదేశ గ్రామీణ కూలీల పోషక స్థితిపై విశ్లేషణాత్మక పరిశోధన" చేసినందుకు గాను శెట్టిపల్లి శ్రావణి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ చేతుల మీదుగా ఆమెకు ఈ డాక్టరేట్ పట్టా ప్రదానం చేయబడింది. శెట్టిపల్లి శ్రావణి గతంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో గోల్డ్ మెడల్ సాధించడం విశేషం. అన్నమయ్య జిల్లా రామాపురం మండలం బండపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డి గారి పల్లె వీరి స్వగ్రామం. ఆమె తండ్రి వెంకటకృష్ణారెడ్డి లక్కిరెడ్డి పల్లిలోని వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా సేవలందిస్తున్నారు. తల్లి వేదవతి సాధారణ గృహిణి. ఈ సందర్భంగా శెట్టిపల్లి శ్రావణి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పద్ధతులు, శాస్త్రీయ ఆవిష్కరణలను రైతులకు చేరవేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణాభివృద్ధితో పాటు రైతుల జీవన ప్రమాణాల మెరుగుదలకు తన పరిశోధనలు దోహదపడతాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రొద్దుటూరుకి ఉర్దూ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరుకి ఉర్దూ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మాట్లాడుతూ కడప జిల్లా, ప్రొద్దు టూరు పట్టణంలో జిల్లా కేంద్రమైన కడప తర్వాత అధికంగా ముస్లిం సోద రులునివసిస్తున్నారని, 35 నుండి 40వేల మంది ఓటర్లు నివసిస్తున్నారని, ఇక్కడ 2008లో ఇంటర్మీడియట్ ఉర్దూ కళాశాల ఏర్పాటు చేశారని, డిగ్రీ కళాశాల ప్రజలు కోరుతున్నారని, ప్రొద్దుటూరు చుట్టు ప్రక్కల ఎక్కడా ఉర్దూ డిగ్రీ కళాశాల లేని కారణంగా ఉర్దూ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు.

# రెయిన్‌బో స్కూల్‌లో మెగా టాలెంట్ టెస్ట్

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండలంలోని రెయిన్‌బో హై స్కూల్ కరెస్పాండెంట్ తవ్వా సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22న మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నారు. 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్ష జరుగు తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటిబహుమతి 20,000, రెండవ బహుమతి 15,000, మూడవ బహుమతి 10,000 నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నంబర్ 93948 08093 పోన్ చేసి రూ.100 రిజిస్ట్రేషన్ ఫీజుతో పాల్గొనవచ్చన్నారు.

# ఏపీజీబీ ఖాతాదారుల కుటుంబ సభ్యులకు రెండు లక్షల బీమా చెక్కు అందచేత

### - ఏపీజీబి మేనేజర్ సింగం రమణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు గ్రామంలోని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చెక్కు అందజేసినట్లు దువ్వూరు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సింగం రమణ తెలిపారు. మండల కేంద్రమైన దువ్వూరు గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్యర్యంలో ఏపీజీబీ ఖాతాదారులు పల్లకి వారి పల్లె గ్రామానికి చెందిన గొర్ల గంగాదేవి కుటుంబ సభ్యులకు, మదిలే పల్లె గ్రామానికి చెందిన అనుకొండ బ్రహ్మయ్య కుటుంబ సభ్యులకు గురువారం బ్యాంకు మేనేజర్ సింగం రమణ రూ. 2 లక్షల బీమా చెక్కునువారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా మేనేజర్ మాట్లా డుతూ ప్రతి ఖాతా దారుయుదు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన లో 436సురక్ష యొజన రూ. 20-బీమానునమోదు చేసుకొని ఈపథ కాలనుసద్వినియెగాంచేసుకోవాలనిఅయనతెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్‌అసిస్టెంట్ మేనేజర్ బిఎస్ వి.దుర్గా,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఎస్ఐ నాగయ్యకు ఎస్ఐగా పదోన్నతి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా పని చేస్తున్న నాగయ్యకు సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి లభించింది. నాగయ్య కలసపాడు పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుల్‌గా, మరియు హెడ్ కానిస్టేబుల్‌గా, ఏఎస్ఐగాపలుదపాలు విధులు నిర్వహించారు. జిల్లాపోలీస్‌అధికారులు నిర్వహించిన పదోన్నతి జాబితాలో నాగయ్య ఎస్సైగా పదోన్నతి పొంది అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కలసపాడు పోలీస్ స్టేషన్లో ఆయనను ఘనంగా సత్కరించి రిలీవ్ చేశారు

# కోటిరెడ్డి మహిళా కళాశాలలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం



## విద్యార్థులు ఒత్తిడిని జయించి ఉన్నత లక్ష్యాలు సాధించాలి

**కడప మేజర్ న్యూస్ :** కోటిరెడ్డి గవర్నమెంట్ ఉమెన్స్‌కాలేజీలోఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యం మరియు సంబంధిత సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది, ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం బాష ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు, రిసోర్స్ పర్సన్‌గా ప్రముఖ మానసిక వైద్యుడు డాక్టర్ ఆర్. వెంకట్రాముడు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం బాష మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ప్రతి మనిషికి అత్యంత అవసరమని తెలిపారు, ముఖ్యంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే భావోద్వేగాలను నియంత్రించుకోవడం, మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవడం ఎంతో కీలకమని సూచించారు, డాక్టర్ ఆర్. వెంకట్రాముడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అనేక మంది మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, అయితే శారీరక సమస్యల మాదిరిగా వాటిని బహిరంగంగా పంచుకోవడంలో వెనుకంజ వేస్తున్నారని పేర్కొన్నారు, దీనివల్ల సమస్యలు తీవ్రరూపం దాల్చి వివిధ రకాల రుగ్మతలకు దారితీస్తున్నాయని తెలిపారు, యువత ఒత్తిడికి లోనై మద్యం, జూదం, డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసైతమభవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని,మానసికరుగ్మతల లక్షణాలను చిన్న దశలోనే గుర్తించి వైద్యులను సంప్రదించడం ద్వారా సరైన చికిత్స పొందవచ్చని, దీంతో సమస్యలు తీవ్రం కాకుండానివారించవచ్చని సూచించారు, మానసిక ఆరోగ్యం బాగుంటే శారీరక ఆరోగ్యం కూడా మెరుగ్గాఉంటుందని పేర్కొంటూ, మంచి ఆహారం, మంచి అలవాట్లు, సానుకూల దృక్పథం ద్వారా ఆనందకరమైనజీవితాన్ని గడపవచ్చని వివరించారు, ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, డాక్టర్ పి. శచీ దేవి, డాక్టర్ గురివి రెడ్డి, గురు మోహన రెడ్డి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు..

# ప్రతిష్టాత్మక ఇన్ఫోసిస్ స్టార్స్ స్కాలర్‌షిప్స్ విడుదల

## - మిట్స్ విద్యార్థులకు రూ.33 లక్షలు మంజూరు



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలో గల మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు బి.టెక్ మూడవ సంవత్సరం చదువుతున్న 33 మందికి విద్యార్థులకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చొరవతో ప్రతిష్టాత్మకమైన ఇన్ఫోసిస్ (స్టెమ్) స్టార్స్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ కింద స్కాలర్‌షిప్‌లు లభించాయని యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ యువరాజ్ అన్నారు.ఎంపికైన ప్రతి విద్యార్థికి రూ. 1,00,000/-ఆర్థికసహాయంలభించిందని,ఇది మొత్తం రూ. 33,00,000/- గ్రాంట్ లభించిందన్నారు.ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్ మద్దతు ఇస్తున్న ఇన్ఫోసిస్‌వారికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. స్కాలర్షిప్ లభించిన విద్యార్థులను ఛాన్సులర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సులర్ ద్వారకనాథ్,వైస్ ఛాన్సులర్ డాక్టర్ యువరాజ్, సీనియర్ మేనేజర్ స్టూడెంట్ అఫ్ఫాయిర్స్ సమీనా తదితరులు అభినందనలు తెలియజేశారు.

# శివాజీ ఒక సామాజిక విప్లవం : జెవివి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శివాజీ అంటే కేవలం ఒక మతం కాదని, శివాజీ అంటే సామాజిక విప్లవం అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, జిల్లా యూత్ కన్వీనర్ హేమంత్ కుమార్ లు అన్నారు. శివాజీ జయంతి కార్యక్రమానికి ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో హేమంత్ కుమార్ మాట్లాడుతూ నేటి పరిస్థితులలో శివాజీని మనువాద చట్రంలో బంధించారని, కానీ శివాజీ లౌకికవాదని తన రాజ్యంలో అన్ని మతాల వారిని అక్కున చేర్చుకొని అందరిని ఆదరించాడని తెలిపారు. శివాజీ బహుజన సామ్రాజ్యాన్ని స్థాపించారని, మహిళలను ఉన్నతంగా గౌరవించి స్త్రీవాదిగా కూడా ప్రసిద్ధి చెందారని వివరించారు. శివాజీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ లౌకికవాద భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే మన ముందున్న కర్తవ్యమని అన్నారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్మాట్లాడుతూతన రాజ్యంలో ఉన్న ప్రజలను, ముస్లింలను, రైతులను, మహిళలను, దళితులను, కింద కులాల వారిని గౌరవించారని అన్నారు. జోగినీవ్యవస్థనువ్యతిరేకించాడని, రైతుల రుణాలపై వడ్డీలు తీసుకోలేదని, శివాజీ స్వరాజ్యంలో అన్ని మతాల వారు అధికారులుగా ఉన్నారని తెలిపారు. శివాజీని స్మరించడం అంటే సర్వమతాలను ఒకటే అని ఒప్పుకోవడమని అన్నారు. లౌకికస్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉషారాణి, లక్ష్మీనారాయణరెడ్డి, కరీముల్లా, సంజీవరెడ్డి, గురుశేఖర్ రెడ్డి, నాగరాజు, మధుసుధన్ రెడ్డి, సయ్యద్, దేవానంద్, రవిబాబు, నరేష్ పాల్గొన్నారు.

# రక్తంలో వీరత్వం, శ్వాసలో దేశభక్తి నింపుకున్న నాయకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రక్తంలో వీరత్వం, శ్వాసలో దేశభక్తి నింపుకున్న నాయకుడు ఛత్రపతి శివాజీ అని ప్రొద్దుటూరు గో సేవ అధ్యక్షుడు శివ నాగిరెడ్డి, శివశక్తి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్, బిజెపి 1 పట్టణ అధ్యక్షుడు వంకదారి నరేంద్ర రావు తెలిపారు. గురువారం మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా స్థానిక విజయకుమార్ సర్కిల్ లో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తంలో వీరత్వం, శ్వాసలో దేశభక్తి నింపుకున్న నాయకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఆయన ఆత్మవిశ్వాసం, ధైర్య సాహసాలు, దేశం పట్ల అంకితభావం నేటి యువతకు ఆదర్శం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, సుధాకర్ రెడ్డి, శివశక్తి పుల్లారెడ్డి, గైక్వాడ్ సిద్ధార్థ,ఆవోప నాయకులు వెంకటసుబ్బయ్య, తోటమ్ శెట్టి శ్రీనివాసులు, బిజెపి ప్రధాన కార్యదర్శి చెన్నా మోహన్ జిల్లా కార్యదర్శి కంబగిరి కార్యదర్శి చిన్న, హరికృష్ణ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడపలో ఉచిత కిడ్నీ క్యాన్సర్ వైద్య శిబిరం



## యశోద హాస్పిటల్స్ యూరో ఆంకాలజిస్ట్ డా.గోపిచంద్

**కడపటౌన్,మేజర్‌న్యూస్ :** ప్రొస్టేట్,కిడ్నీ క్యాన్సర్ పురుషులను బట్టే సాధారణ క్యాన్సర్లు. కానీ కడప, ఆంధ్రప్రదేశ్‌లోని చాలామంది రిస్కులు, లక్షణాలు, ముందస్తు గుర్తింపు శక్తిని తెలుసుకోలేదని యశోధా హాస్పిటల్స్, హైదరాబాద్ ప్రముఖ యూరాలజిస్ట్, యూరో ఆంకాలజిస్ట్ డాక్టర్ గోపిచంద్ తెలిపారు. గురువారం నగరంలో ఎర్రముక్కపల్లి లో ఉన్న యశోద హాస్పిటల్స్ సమాచార కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూప్రొస్టేట్ క్యాన్సర్‌ను "సైలెంట్ కిల్లర్" అం టారు. 50 ఏళు పైబడిన భారతీయ పురుషుల్లో 2వ స్థానం. 1990ల నుంచి కేసులు 220 శాతం పెరిగాయి. కడప వంటి పట్టణాల్లో వృద్ధాప్యం, చెడు ఆహారం, ఊబకాయం, ధూమ పానం కారణాలు. ప్రారంభ దశల్లో లక్షణాలు లేవు, మూత్రవిసర్జనలో నొప్పి లేదు, రక్తం లేదు. తర్వాత తరచూ మూత్రం, బలహీన ప్రవాహం, రక్తం కనిపిస్తే రోగం వ్యాపించవచ్చు.50 ఏళ్ల తర్వాత సంవత్సరానికి పి.ఎస్.ఎ రక్త పరీక్ష, డి.ఆర్. ఈ.స్క్రీనింగ్‌లు 90 శాతం కేసులు ముందుగా పట్టుకుంటాయి. క్యూర్ రేటు 95 శాతం ఉంటుం దని తెలిపారు. శస్త్రచికిత్స, రేడియేషన్, రోబోటిక్ ప్రొస్టేటెక్టమీ, కిడ్నీ క్యాన్సర్ ప్రతి 5,000 మందిలో ఒకరు ప్రభావితులు. కిడ్నీ ఫిల్టరింగ్ యూనిట్లలో పుట్టుకొస్తుంది, అడ్వాన్స్‌డ్ వరకు తెలియదు. రిస్కులు ధూమపానం రక్తపోటు, ఊబకాయం, కుటుంబ చరిత్ర. లక్షణాలు: మూత్రంలో రక్తం, వృక్క ప్రదేశంలో నొప్పి, బరువు తగ్గడం, అలసట. పార్షల్ నెఫ్రెక్టమీ రోబోటిక్ ప్రొసీజర్లు యశోధాలో ఉన్నాయని చెప్పారు.కడపలోని యశోద మెడికల్ సెంటర్లో ప్రతినెల మూడవ గురువారం అందుబాటులోఉంటాననిడాక్టర్‌గోపీచంద్ తెలిపారు. వివరాలకు 9063926579, 9154535818 అనే నంబర్లు సంప్రదించాలని ఆయన కోరారు.

# ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

**కడప మేజర్‌న్యూస్** : 2026వ సంవత్సరం ప్రత్యేక సంచిక ని పాఠశాల విద్య ఎస్ఎస్సి బోర్డు డైరెక్టర్ పార్వతి చేతుల మీదుగా గురువారం నాడు ఆర్ ఎస్ యు ప్రత్యేక సంచిక ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ ఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండంనాటి ప్రశాంత్ మాట్లాడుతూ రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ శాంతియుతంగా విద్యారంగా సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని. విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలు ప్రభుత్వఅధికారుల దృష్టికి ప్రజాప్రతిని దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడుతుందన్నారు.నేడు జరుగుతున్న విద్యా వ్యవస్థ పైన క్లుప్తంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం. విద్యార్థుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలోనే ఈ ప్రత్యేక సంచిక రూపొందించడం చేయడం జరిగిందని వారన్నారు. అంతేకాకుండా ఈ ప్రత్యేక సంక్షేకలో 2025 వ సంవత్సరంలోరాష్ట్రవ్యాప్తంగా చేసిన ఆందోళనలకు సంబంధించి దృశ్యాలు పొందుపరిచామని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామిరెడ్డి . నరేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు...



# బాధితులకు భరోసా సీఎంఆర్ఎఫ్



**పుల్లంపేట, మేజర్ న్యూస్;**
పుల్లంపేటమండలంలో ఎంతోమంది నిరుపేదలు అనారోగ్యం పాలై ఆపదలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన సీ.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కులను రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి,తెలుగుదేశంపార్టీ నాయకురాలు ముక్కావరలక్ష్మమ్మ, పుల్లంపేట మండల అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు స్వయంగా బాధితుల ఇండ్లకు వెళ్లి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. వరలక్ష్మమ్మ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నటువంటి వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనారోగ్య బాధితులను గుర్తించి కష్టకాలంలో వారిని ఆదుకోవడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు.చెక్కుల పంపిణీ వివరాలు టి.కమ్మపల్లి పంచాయతీలోని ఎగువరెడ్డి పల్లికి చెందిన చవాకుల నరసింహులు కుటుంబానికి రూ 2,00547,ఎగువరెడ్డిపల్లి అరుంధతి వాడకు చెందిన రెడ్డిపాక ఉదయకుమార్ కు, రూ.24584,రంగంపల్లి గొల్లపల్లికి చెందిన గాడి రామకృష్ణారెడ్డికి రూ. 75,236,రెడ్డిపల్లి పేటకు చెందినరొంపిచర్ల రెడ్డయ్యకు రూ.30,795, మినుకూరుఅక్షయరూ25,000, పందికాళ్ళ కృష్ణయ్యకు రూ.42,595,సీతారాంపేటకు చెందిన పుత్తచిన్నవెంకటసుబ్బయ్యకు రూ.41,250 పుల్లంపేటకు చెందిన సుధాకర్ శెట్టికి రూ. 30,900, నూకరమాదేవికి రూ. 1,72,860 దలవాయి పల్లి కొత్తపేటకు చెందిన పులిచెర్ల వెంకట వినయ్ కురూ.3,51,178 దలవాయిపల్లికి చెందిన కలగట్ల పకీరమ్మకు రూ.45,541, కొట్టాలపల్లికి చెందిన లింగుట్ల రామకృష్ణయ్య నాయుడుకు రూ. 2,52,150,సాదువారిపల్లికి చెందిన సాధు జయరామయ్యకు రూ.90,777 గోళవారిపల్లికి చెందిన కొమ్మూరు నితీష్ కుమార్ రెడ్డికి రూ.42,987 తిరుమలయ్య గారి పల్లికిచంది నదూరి రామచంద్రయ్యకురూ.25,166 రూపాయలు విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీమండలఅధ్యక్షులు పోలూరు కృష్ణమనాయుడు,లింగుట్లవెంకట రమణ నాయుడు, జనరల్ సెక్రెటరీ పోలీ జగదీశ్వర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ ముద్దాసుభాష్‌రెడ్డి,వెం కటసుబ్బయ్య యాదవ్, ఆదినారాయణ రెడ్డి, మారోతుమల్లికార్జున,జీ.కే సుబ్బారెడ్డి,అనపాల చంద్ర,చవనఅంజి నాయుడు, మల్లు రాజారెడ్డి, పంజిగలవెంకట్,మనోహర్ రెడ్డి, పసుపులేటి వెంకటరమణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని చెన్నూరులో ఘనంగా వేడుకలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ చెన్నూరు మండల అధ్యక్షులు పెడబల్లె వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలతో కలిసి మిఠాయిలు పంపిణీ చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెడబల్లె వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ దేశానికి ఆదర్శప్రాయమైన వీరుడని, గొప్ప యోధుడిగా స్వరాజ్య స్థాపకుడిగా ప్రసిద్ధి చెందారన్నారు. అలాగే ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెడబల్లె సరోజమ్మ, అధికారి రవి, గోదిన కాశి, చీమల అంకిరెడ్డి, ముండ్ల రమేష్ రెడ్డి, లోమడ శివారెడ్డి, రెడ్డి ప్రసాదు, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ




**రాజంపేట రూరల్ మేజర్‌న్యూస్** : రాజంపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులకు రాజంపేట స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ చల్లా కోటిరెడ్డి, బ్రాంచ్ మేనేజర్ షేక్ ఫాతిమా, అకౌంటెంట్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో సిఎస్ఆర్ యాక్టివిటీ 5 మంది విద్యార్థినులకు గురువారం సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ఫాతిమా మాట్లాడుతూ, గ్రామీణప్రాంతాలలోని ఆడపిల్లలు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో వారికి సైకిళ్ళు పంపిణీ చేసినట్లు తెలిపారు. సైకిళ్లు పొందిన విద్యార్థినులు వాటిని సద్వినియోగం చేసుకొని, ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలనిఆకాంక్షించారు. అనంతరంస్థానికగర్ల్స్ హైస్కూల్‌పాఠశాల విద్యార్థినిలకు సానిటరీనాప్కిన్లనుపంపిణీచేయడంతోపాటు నాప్కిన్ల వాడకం, శరీర పరిశుభ్రతపై అవగాహనకల్పించారు. ఈసందర్భంగా ఎస్బిఐసిబ్బందికి విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలసిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## సిబిసిఐ బిషప్స్ ఇండియా ప్రెసిడెంట్‌కు ఘన సత్కారం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** సీబీసీఐ బిషప్స్ ఇండియా ప్రెసిడెంట్‌గా ఎన్నికైనా కార్డినల్ పూల అంతోని తండ్రి ని మాదిగ క్యాథలిక అసోషియేషన్ జాతీయ అధ్యక్షులు కుమ్మరి కృష్ణాకర్ అధ్యర్యంలో తెలుగు రాష్ట్రాల ఎంసీఏ క్యాతలిక కో. ఆర్డినేటర్స్ ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో కడప డయాసిస్ కో ఆర్డినేటర్ సంబటూరు రవీంద్రబాబు కో. ఆర్డినేటర్ తిరువీధి జయరాములు పాల్గొన్నారు.

## విశ్వమేధ స్కూల్లో చత్రపతి శివాజీ మహారాజ్ పుట్టినరోజు వేడుకలు




**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రంలోని విశ్వమేధ పాఠశాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు శివ ప్రసంగించారు. మన జీవితంలో శివాజీ మహారాజ్‌ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, ఆయన జీవితంలో జరిగిన ముఖ్యమైన ఘటనలను వివరిస్తూప్రేరణకలిగించేలామాట్లాడారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదే పదే అబద్ధాలు వల్లేవేస్తే అవి నిజమైపోవు

### పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీనారాయణ



**రాజంపేట, మేజర్ న్యూస్;** వైసిపి నాయకులు పదేపదే అబద్ధాలు వల్లివేస్తే అవి నిజాలు అయిపోవనీ టిడిపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ తెలియజేశారు. గురువారం జిల్లా లీగల్ సెల్ కార్యాలయంలో అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైసీపీ వారికిడైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా పదే పదే హెరిటేజ్.. ఇందాపూర్ డైరీల గురించి అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను ఏమర్చాలని చూస్తున్నారని ప్రజలు అమాయకులు కాదు తెలివైన వారు అని 2024 ఎన్నికల ఫలితాలు అప్పుడే తేటతెల్లమైంది అని. వారికి 11 సీట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు.. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 2019.24 మధ్య తిరుమలలోని ఆ దేవ దేవుడికి చుక్క పాలు కూడా లేకుండా పాలతో ఏ మాత్రం సంబంధం లేని రసాయనాలతో నెయ్యి తయారు చేసి నైవేద్యాలు/లడ్డూలు పెట్టీ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులకు తినిపించి దేవుడిపై ప్రజలకు ఉండే భక్తి. విశ్వాసాలకు తీరని ద్రోహం చేశారని అన్నారు.. మనకు తెలిసినంత వరకు హెరిటేజ్‌సంస్థఎప్పుడూ ప్రభుత్వానికి గానీ.. దేవాలయాలకు గానీ నెయ్యి సరఫరా చేసిన దాఖలాలు లేవు.. భారత దేశంలో ప్రసిద్ధి గాంచిన మహారాష్ట్రపుణెకి చెందిన ఇందాపూర్ డైరీ సంస్థ హెరిటేజ్ కి కో మాన్యు ఫాక్చరింగ్ లొకేషన్ మాత్రమే.. ఇక్కడ చీజ్.. మిల్క్ పౌడర్.. పన్నీర్ వంటివి మాత్రమే హెరిటేజ్ సంస్థకు సంబంధం.. ఇక్కడ హెరిటేజ్ సంస్థ నెయ్యి తయారు చేయదు... ఈ సంగతి వైసీపీ ముఖ్యనాయకులకు అందరికీ తెలిసినా అబద్ధాలు బుకాయిస్తున్నారు.. ఎవరైనా 100 రూపాయల వస్తువు 50 రూపాయలకు ఇస్తానంటే ఆలోచిస్తారు ఇందులో ఏదో లోపం ఉందని.. అలాంటిది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి కి సమర్పించే కానుకల ద్వారా వచ్చిన డబ్బుతో కొనుగోలు చేసే సు ద్ధమైన నెయ్యిని కొనకుండా రసాయనాలతో నెయ్యి తయారు చేసి తద్వారా లడ్డూలు తయారు చేసి ప్రజలకు తినిపించడం ఎంతవరకు న్యాయం అని అడిగారు.. తెల్లగా ఉన్నాయి కదా అని కల్లు ను తెచ్చి పిల్లలకు పాలుఅనితాపించలేము కదా.. దేవుడి లడ్డు పేరుతో కోట్లు కొల్లగొట్టిన వైసీపీ నాయకులు ఇప్పటికైనా తప్పు ఒప్పుకొని ఆ దేవదేవుడిని క్షమించమని వేడుకొని అక్రమంగా సంపాదించిన కోట్ల రూపాయలు ఆ వెంకటేశ్వర స్వామికి సమర్పించి ప్రాయచిత్తం చేసుకొని చట్టం ద్వారా పడే శిక్షను అనుభవిస్తే. వారి తర్వాత తరం వారు అయినా స్వామి కృపకు పాత్రులు అవుతారని తెలిపారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయింతి

### బిజెపి మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** గురువారం చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని రైల్వే కోడూరు మండలంలోని వి పి ఆర్ కండ్రిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు భారతీయ జనతా పార్టీ 142 మంది విద్యార్థులు కలిసి ఘనంగా జయింతిని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి స్టేట్ కిషన్ మోర్చా హార్టికల్చర్ మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు, కిషన్ మోర్చా జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు జయ ప్రకాష్ నారాయణ వర్మ, జిల్లా మహిళా మండలి కార్యకర్త తోట జ్ఞాని, హై స్కూల్ అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థినీలు అందరూ ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలువేసినివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం పేస్వా బ్రాహ్మణుల అరాచకాలను వివక్షతను దోపిడీని అన్యాయాలనుదౌర్జన్యాలకువ్యతిరేకంగా పోరాడుతూబ్రాహ్మణులవర్ణవ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించి ప్రశ్నించిన మొనగాడు వాళ్ల పాలిట మగాడని, స్వతంత్ర మరాఠరాజ్యం లౌకిక పాలన సామాజిక న్యాయం ఎల్లప్పుడూ వర్ణ వ్యవస్థను వ్యతిరేకించి గెలిచిన ప్రజా పాలకుడని ఆయన అన్నారు.



# ఛత్రపతి శివాజీ యువతకు స్ఫూర్తి

- ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు
- ధర్మం కోసం, దేశం కోసం ధైర్యంగా నిలబడాలని పిలుపు
- విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, హిందూ సంఘాలు

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఆదర్శాలకు, అజేయ ధైర్యసాహసాలకు పేరుగాంచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ యువతకు స్ఫూర్తిదాయకమని విశ్వ హిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, హిందూ సంఘాలు సభ్యులు అన్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో అల్లసాని పెద్దన్న సర్కిల్ వద్ద చత్రపతి శివాజీ జయంతి ని పురస్కరించుకొని చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మొఘల్ సామ్రాజ్య ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఛత్రపతి శివాజీ నాయకత్వం



వహించిన యుద్ధాలకు ప్రసిద్ధి చెందారని అన్నారు. ఆయన సాహసోపేత స్ఫూర్తికి ప్రసిద్ధి చెందారని అన్నారు. యువత ఛత్రపతి శివాజీ ఆదర్శాలను అనుసరించి దేశానికి మంచి పౌరులుగా మారాలని ఆయన అన్నారు. 16 సంవత్సరాల వయసులోనే పరాయి పాలకుల సమర శంఖం పూరించి దేశభక్తిని చాటుకుని మరట్వాడ రాజ్యస్థాపన చేసిన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. నేటి యువత శివాజీ మహారాజును ఆదర్శంగా తీసుకుని ధర్మం కోసం దేశం కోసం దైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందించి చత్రపతి శివాజీ జన్మదిన అధికారికసెలవుదినంగా ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరపాలని కోరుతూ, హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ సభ్యులు, హిందూ సంఘాల సభ్యులు హిందువులు పాల్గొన్నారు.

## పాత వస్తువుల సేకరణకు గ్రామాలకు స్వచ్ఛరథం

### – మండల అభివృద్ధి అధికారి జె. సుబ్బారెడ్డి



**దువ్వూరు ,మేజర్‌న్యూస్:** గ్రామాల్లో పొడి చెత్తతో పాటు పాత వస్తువులసేకరణకు జనవరి 27 నుండి స్వచ్ఛ రథం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని మాచనపల్లె గ్రామంలో స్వచ్ఛ రథం గ్రామంలోనివీధులలో తిరిగిందని పంచాయతీ అభివృద్ధి అధికారితెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛరథంనుఎంపీడీవోసుబ్బారెడ్డి తనిఖీ నిర్వహించారు. మాట్లాడుతూ ఇంట్లో ఉన్న పాత ప్లాస్టిక్ బాటిల్స్ కవర్లు గాజు సీసాలు న్యూస్ పేపర్లు అట్టలు నూనె డబ్బాలు ఎలక్ట్రిక్ వ్యర్థాలు తదితర వాటినిస్వీకరించడం జరుగుతుందన్నారు అందుకు సమానంగా ప్రజలకు నిత్యవసర సరుకులను అందించడం జరుగుతుందన్నారు స్వచ్ఛ రథం కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించి చెత్త నుండి సంపద పొంది గ్రామ పరిశుభ్రతను కాపాడాలన్నారు ఇంటి, నీటి పన్ను ఇతర వ్యాపార పన్నులు పెండింగ్ బకాయిలను చెల్లించేందుకు ప్రజలు సహకారం అందిం చాలన్నారు అలాగే ప్రభుత్వం ద్వారా ప్రజలకు ప్రయోజనాలు కలిగించేందుకు పలు సర్వేలు నిర్వహించడం జరుగుతుందన్నారు అందులో భాగంగా సచివాలయంసిబ్బంది ఇంటి వద్దకువచ్చి నప్పుడు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి , సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చింతకొమ్మదిన్నె శ్రీ గంగమ్మ తల్లి జాతర వైభవంగా నిర్వహణ



**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం కొత్తపేట గ్రామంలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి జాతర ఎంతో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తమ కోరికలు నెరవేరేలా ఆశీర్వదించాలని ప్రార్థనలు చేశారు. గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. జాతరకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శీతల పానీయాలు, మజ్జిగ వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. భక్తులు ఈ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లారెడ్డి, గంగా శశిధర్, డాక్టర్ రెడ్డి శేఖర్ రెడ్డి, ప్రసాద్, జయరాం రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురి అవుతున్న దోభీ ఘాట్‌ను రక్షించండి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఆక్రమణకు గురి అవుతున్న దోభీ ఘాట్ ను రక్షించాలని భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు పాలెం రెడ్డి కిరణ్ తెలిపారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో రజకులకు అండగా నిరసన చేపట్టార. స్థానిక కొత్తపల్లి పంచాయితీలో ప్రభుత్వం ద్వారా కేటాయించబడిన దోభీకానాను గ్రీన్ ల్యాండ్ విల్లా వారు ఆక్రమించే ప్రయత్నంలో దోభీ కానాకు తాళాలు వేయడం జరిగిందని, కావున రజకులకు దోభీ కాన లోకి వెళ్ళుటకు మార్గం లేదు గ్రీన్ ల్యాండ్ కమిటీ సభ్యులు రజకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వివరించారు. కావున దోభీ కానాను రజకులు వినియోంచుకొనేలా దానికి సమస్యలు సృష్టించే వారి పై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో రజకులకు దోభీ కానాలోనికి వెళ్ళుటకు ఎటువంటి ఇబ్బందిలు జరగకూడదని తెలిపారు. ఈ విషయమై కుల వృత్తిలో ఉన్న రజకులకు న్యాయం చేయాలని తహసీల్దార్ గంగయ్యకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ గౌరీశంకర్ , స్టేట్ కౌన్సిల్‌మెంబెర్ గురుప్రసాద్ , జిల్లా కార్యదర్శి బి.జయలక్ష్మి , టీడీపీ రమణ , ఓబీసీ జిల్లా అధ్యక్షుడు వెంకట్ నాయుడు , సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ,రజకసంగంప్రెసిడెం ట్ పొట్టిపాటి బాబు,బీజేపీకార్యకర్తలు,టీడీపీకార్యకర్తలు , సిపిఎం నాయకులూ,రజక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు ప్రజలు సహకరించాలి

ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు



**చెన్నూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వం నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన సమగ్ర వివరాలను సేకరించడం జరుగుతోందని ఈ సర్వేకు ప్రజలందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పారదర్శకంగా నిర్వహించి, సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదా రులకు చేరేలా చర్యలు తీసుకుంటోందన్నారు. అర్హులైన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అందించడమే ఈ సర్వే యొక్క ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. కుటుంబాలకు యూనిక్ ఫ్యామిలీ ఐడీ కేటాయింపు ద్వారా సంక్షేమపథకాలఅమలునువేగవంతం చేయడానికి, ప్రభుత్వానికి ఖచ్చితమైన కుటుంబ డేటా సిద్ధం చేసేందుకు ఈ సర్వే చేపట్టినట్లు తెలిపారు. అందువల్ల ఆయా గ్రామాల ప్రజలం దరికీ విజ్ఞప్తి చేస్తూ సర్వే అధికారులు మీ వద్దకు వచ్చినప్పుడు సంబంధిత పత్రాలు హౌస్ టాక్స్ రసీదు, వాటర్ టాక్స్ రసీదు,ఎలక్ట్రిసిటీ బిల్లు,ఆధార్ కార్డు,రేషన్ కార్డు,బ్యాంక్‌పాస్‌బుక్,ఆదాయ ధృవీకరణ పత్రాలు మొదలైనవి చూపించి, సరైన మరియు పూర్తి సమాచారంఅందించాలనిసూచించారు. ఈ సర్వేను నాణ్యతతో, సమగ్రంగా నిర్వహించేందుకు ప్రతి కుటుంబంబాధ్యతగా సహకరించాలని, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే విజయవంతం కావడానికి ప్రజలందరూ తోడ్పడాలని ఆయన కోరారు.

# విద్యార్థులలో రక్తహీనత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సురేంద్ర నగర్ పట్టణ ఆరోగ్యం కేంద్రం సురేంద్ర నగర్ నందు రాష్ట్రీయ బాలుర స్వస్తిక్ కార్యక్రమంలో భాగంగా గురువారం సురేంద్ర నగర్ ప్రాథమిక పాఠశాల నందు వైద్యాధికారి వై శ్రీనివాసులు మట్లాడుతు ప్రతి బేస్తవారం పాఠశాల నందు ఐరన్ పోలిక్ మాత్రలు విద్యార్థినీ విద్యార్థులకుమింగించిరక్తహీనత లేకుండా చూసుకోవలసినదిగాప్రధానోపాధ్యాయులకు మరియు ఆరోగ్య సిబ్బందికి సూచించడమైనది డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూ సంక్రమణఅసంక్రమణ వ్యాధులు పై పిల్లలందరూ దృష్టి పెట్టి పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత చేతులు శుభ్రతను గురించి ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించడం అయినది కోటవీధి హెల్త్ అసిస్టెంట్ సొద్దల శ్రీరామయ్య మాట్లాడుతూ కీటక జనిత ద్వారా మలేరియా డెంగు చికెన్ గున్యా ఫైలేరియా మరి ముఖ్యంగా ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ మెదడు వాపు వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది కావున వ్యక్తిగత పరిశుభ్రతను పరిసరాల పరిశుభ్రతను మరియు దోమలు కుట్టకుండా ధోమతెరలు వాడలన్నారు , అనంతరము మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై శ్రీనివాసులు మధ్యాహ్నం భోజనము పరిశీలించడమైనది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వి.జనార్ధన్ రావు , ప్రధాన ఉపాధ్యాయులు హైమావతి , రూత్ హెప్సిబ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి,గోపాలకృష్ణ గోఖలే వర్ధంతి

– హాజరైన మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పట్టణంలోనికస్తూరిబా బాలిక విద్యాలయంలో గురువారం చత్రపతి శివాజీ జయంతి,గోపాలకృష్ణ గోఖలే వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ శత్రు దుర్భేధ్యమైన 300 కోటలను నిర్మించాడని,తన ధర్మాన్ని పూజిస్తూ, ఇతర ధర్మాలను గౌరవించడం ప్రజలకు నేర్పించడని,తన రాజ్యంలో అష్టప్రధాన మంత్రులను నియమించడం,చౌత్,సర్దేశ్ ముఖి పన్నుల విధానం ఏర్పాటు చేసి,బలమైన గూఢచార వ్యవస్థను నియమించి,నౌకాదళం ఏర్పాటు చేసి,ప్రజలను చిన్నరంజకంగా పరిపాలించాడని,అనేక యుద్ధాలు గెరిల్ల పోరాటం చేసి విజయం సాధించాడని, శివాజీ మహారాజ్ పరిపాలన విధానము, లౌకిక వాదము, పరమత సహనము,స్త్రీలను గౌరవించడం,వీరత్వము,నేటికీ ప్రజలందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. గోపాలకృష్ణ గోఖలే వర్ధంతి కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. మహనీయులు అడుగుజాడల్లో నడవాలని,చెడు సావాసాలకు దూరంగా ఉండాలని,బాలికలు చక్కగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన సూచించారు. అలాగే బి.కొత్తకోట పట్టణంలోని బైపాస్ రోడ్డు నందు శ్రీకుర్తి దినేష్ రెడ్డి మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్.వి విశ్వలత మరియుసిబ్బంది పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను బకాయిలను సకాలంలో కట్టించండి

– డిఎల్‌పిఓ ఏ రాధమ్మ



**కలికిరి మేజర్‌న్యూస్:** ఇంటి పన్ను బకాయిలను సకాలంలో పూర్తి చేయాలని డిఎల్‌పిఓ ఏ. రాధమ్మ పంచాయతీ సెక్రటరీలను ఆదేశించింది. గురువారం ఆమె కలికిరి గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 28వ తేదీ లోపు ఇంటి పనుల బకాయిలను పూర్తిగా వసూలు చేయాలన్నారు. గ్రామలలో ఉన్న ప్రజల వద్ద నుండి ప్రతిరోజు చెత్త సేకరణ చేయాలని, 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని, తడి చెత్త పొడి చెత్తలను వేరువేరుగా ఆయా డంపులలో చేర్చాలన్నారు. ప్రతి గ్రామంలోనూ సభలు నిర్వహించి గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని, గ్రామ అభివృద్ధిలో నాయకులను, ప్రజలను భాగస్వాములను చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు.

# పెళ్లికి మంగళసూత్రం పంపిణీ

టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నాగ ముని రెడ్డి



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** నారా లోకేష్ నేతృత్వంలో రాజంపేట ఇంచార్జ్ జగన్‌మోహన్ రాజుఆధ్వర్యంలో సిద్దవటం మండలం కడపయపల్లి గ్రామానికి చెందిన టీడీపీకార్యకర్త చెన్నయ్య కుమారుడి వివాహ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి వరుడికి మంగళసూత్రం అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం ద్వారా నారా లోకేష్ కార్యకర్తల పట్ల పార్టీకి ఉన్న అనుబంధాన్ని మరోసారి చాటిచెప్పారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త కుటుంబ సుఖసంతోషాలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు చిన్నప్పరెడ్డి, మణి, పవన్, పెళ్లి కుమారుడు, టీడీపీ కార్యకర్త అయిన చెన్నయ్య పాల్గొన్నారు.

# నేషనల్ పారా సిట్టింగ్ వాలీ బాల్ క్రీడాకారునికి డాక్టర్ వరుణ్ ఆర్థిక సహాయం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మీరట్‌లో జరుగబోయే నేషనల్ పారా సిట్టింగ్ వాలీ బాల్ పోటీలకై మన రాష్ట్ర జట్టు తరపున ఎంపికైన నందలూరు కు చెందిన దివ్యాంగుడు శివకోటిని డాక్టర్ నాగదస్తగిరిరెడ్డి హాస్పిటల్ ఆవరణలో గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి శివకోటికి 5000 రూపాయల ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించారు. డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శివకోటి దివ్యాంగుడైనప్పటికీ దేశ ప్రతిష్ఠను పెంచే ఇంతటి విజయాన్ని సాధించటం అభినందించాల్సిన విషయం అన్నారు. అలాగే ఇతర దివ్యాంగులు కూడా ఆత్మ విశ్వాసంతో జీవితంలో ఎదగాలి అని చెప్పారు. శివకోటి తన విజయాలతో ఎంతో మంది దివ్యాంగులకు ఆదర్శమయ్యారని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీసీనియర్ నాయకులు చలపతి, నాయి బ్రహ్మ నాయకులుచంద్రబాబు ,టీడీపీనాయకులు ఖాదర్ వల్లి ఇతరులు పాల్గొన్నారు.



# పని ఒత్తిడి ప్రాణాల మీదకు వస్తుంది

▪ వీఆర్వోలకు పని ఒత్తిడి తగ్గించాలి ▪ అధిక బాధ్యతలు భారంగా మారాయి ▪ పని ఒత్తిడి తగ్గించండి
▪ ఒత్తిడితో ప్రమాదాలు ఆత్మహత్యలు పెరుగుతున్నాయి ▪ తాహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన వీఆర్వోలు



**రాజంపేట, మేజర్ న్యూస్;** పని ఒత్తిడి తమ ప్రాణాల మీదకు వస్తుందని, ఒత్తిడితో ప్రమాదాలు ఆత్మహత్యలు ఎక్కువయ్యాయని, వీఆర్వోల పని ఒత్తిడి తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గురువారం రాజంపేట తాహసిల్దార్ పీర్ మున్నికి వీఆర్వోలు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర సంఘం పిలుపుమేరకు వీఆర్వోలపై పని ఒత్తిడితో విఆర్వోలు యాక్సిడెంట్లు పాలవడం, కొంతమంది ఆత్మహత్యలకు పాలవడంతో అధికారుల వైఖరిపై రాష్ట్ర సంఘంలో తీసుకున్న నిర్ణయం మేరకు గురువారం రాష్ట్రంలోని అన్ని తాహసిల్దార్ కార్యాలయలవద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టడంలో భాగంగా రాజంపేటలో కూడా వీఆర్వోలు నిరసన కార్యక్రమం చేపట్టారు. అలాగే చనిపోయిన వీఆర్వోలకు సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబాలకు సంఘీభావం తెలియజేశారు, రాష్ట్రంలో పనిచేస్తున్న వీఆర్వోలు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు అని ఎవరు ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం మీకు అండగా ఉంటుందని వారు తెలియజేశారు. అలాగే రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో రెవిన్యూ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులలో సమన్వయం లేకపోవడం వల్ల గ్రౌండ్ లెవెల్ పనిచేస్తున్న మా గ్రామ రెవెన్యూ అధికారులుతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ, డిపార్ట్మెంట్ జాబ్ చార్ట్ ప్రకారం ఏ జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించాలో కూడా స్పష్టత లేకుండా ఒకేసారి అన్ని విధులు చేయాలని ఒకపక్క రెవెన్యూ, మరోపక్క జీఎస్డబ్ల్యూఎస్ అధికారులు ఎవరికి వారు, వారు చెప్పిన పని చేయాలని ఒత్తిడి చేయడంతో చాలామంది వీఆర్వోలు తీవ్ర పని ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారనీ,ఈ సమస్యలపై ఇప్పటికే మా రాష్ట్ర ఉన్నత అధికారుల దృష్టికి మా గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలు పరిష్కరించాలని తెలియజేసిన ఎటువంటి న్యాయం చేయలేదని, అందువల్లనే రాష్ట్ర సంఘంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఆందోళన కార్యక్రమంలో భాగంగా జనవరి 12వ తేదీ నుండి వర్క్ టూ రూల్ అమలు చేయాలని రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు ఉన్నతాధికారులకు తెలియజేసి రాష్ట్ర వ్యాప్తంగా వర్క్ టూ రూల్ అమలు చేస్తూ ఉంటే కావాలని కొంతమంది అధికారులు షోకాజ్ నోటీసులు ఇవ్వడం , బలవంతంగా రాత్రులు, పగలు టైం తో సంబంధం లేకుండా సెలవు రోజులు, పండుగ రోజుల్లో, కూడా పనిచేయాలని ఒత్తిడి చేయడం జరుగుతుందనీ,ఈ విధంగా మా గ్రామ రెవెన్యూ అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నందున, వర్క్ టూ రూల్ అమలు చేస్తామని అప్పటికి అధికారులు స్పందించకపోతే, రాష్ట్ర సంఘ నిర్ణయం మేరకు ఏ కార్యచరణకు పిలుపునిచ్చిన చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి నెల ఒకటో తేదీన ఆదివారం, సెలవు రోజు వస్తే ముందు రోజే పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పెట్టడం తర్వాత సెలవు రోజున సెలవు తీసుకునే లాగా ముఖ్యమంత్రి చెబుతూ ఉంటే రోజువారి విధులు సర్వేలు విషయంలో అధికారులు మాత్రం టైం తో సంబంధం లేకుండా రాత్రులు, పగలు, సెలవు రోజులు,పండుగరోజుల్లోకూడా విధులు చేయాలని ఒత్తిడి చేయడం చూస్తూ ఉంటే కావాలని ఉద్యోగులను కూటమి ప్రభుత్వానికి దూరం చేయడానికి కుట్ర జరుగుతుందని, అలాగే గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో, పాస్ పుస్తకాలలో జరిగిన తప్పులు విషయంలో సరి చేయకుండా మరల అవే పుస్తకాలు ఇవ్వడం వల్ల రైతులకు ఉపయోగం లేదని, మా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం. జనవరి 10వ తేదీన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెంటనే తప్పులు తడకలుగా ఉన్న పాస్ పుస్తకాలు పంపిణీ నిలుపుదల చేసి తప్పులను సరి చేసిన తర్వాతే రైతులకు ఇబ్బంది లేకుండా కొత్త పాస్ పుస్తకాలు రైతులకు ఇవ్వాలని ఒక మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుని అధికారులను ఆదేశిస్తే ముఖ్యమంత్రి ఆశయాలు కూడా నెరవేరకుండా, వీఆర్వోలకు రైతుల నుండి సమాచారం తీసుకోవడానికి, తప్పులు సరి చేయడానికి, కావలసిన టైం ఇవ్వకుండా మరల అధికారులు గత ప్రభుత్వంలో జరిగిన తప్పుల్ని సరిగ్గా సరి చేయకుండా మరల మాతో తప్పులు చేయించి రైతులకు తప్పులు తడకలుగా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తే రైతులు కూటమి ప్రభుత్వాన్ని కూడా విమర్శించడం జరుగుతుందన్నారు. విఆర్ఓలనుకూడా దోషులుగా చూడడం జరుగుతుందనీ,అందువలన గ్రౌండ్ లెవెల్ లో ఉన్న వాస్తవ పరిస్థితులను తెలుసుకొని రీ సర్వే మరియు రీ సర్వే జరిగిన గ్రామాల్లో పాస్ పుస్తకాలు కరెక్ట్‌గా రైతులకు అందజేయాలంటే వీఆర్వోలకు, సర్వేర్లుకు కావలసిన సమయం ఇచ్చే విధంగా ముఖ్యమంత్రిచర్యలుతీసుకోవాలని తెలియజేస్తున్నామన్నారు. అలాగేమాసమస్యలపై కూడా వెంటనే మాతో చర్చించి మా సమస్యలు పరిష్కారానికి కూడా కృషి చేయాలని వారు కోరారు.



# రిషిక ప్రియ హత్య ఘటన అత్యంత బాధాకరం

▪ చిన్నారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి ▪ గంజాయి,అక్రమ మద్యం వ్యాపారులపై కేసులు పెట్టాలి
▪ మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం ▪ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆరోపణలు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాలను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వైసీపీ నేత,రాజంపేట పార్లమెంట్ సభ్యులు ఎంపి మిథున్ రెడ్డి ఆరోపించారు. గురువారం మదనపల్లె మండలంలో ఓ ప్రైవేటు కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ఎంపీ విచ్చేశారు. చిన్నారి రిషిక ప్రియ కుటుంబాన్ని పరామర్శించాలనుకుని అక్కడ వారు లేరని తెలియడంతో కన్వెన్షన్ హాల్ వద్దే వైసీపి నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఏడేళ్ల చిన్నారిపై ఓ అగంతకుడు అత్యాచారం చేసి,ఆపై దారుణంగా హత్య చేయడం తెలుసుకొని కడుపు తరుక్కుపోయి రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేసి బాధితులకు అండగా నిలిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. మాదకద్రవ్యాలకు అండగా నిలుస్తున్న వారిపై కేసులు పెట్టాలని,డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాలను విచ్చలవిడిగా విక్రయిస్తున్న వారిని కట్టడి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. చిన్నారిని



కోల్పోయిన కుటుంబాన్ని ఒక్క మంత్రి కానీ, ఎమ్మెల్యే కానీ పరామర్శించి ఆదుకోలేదు కానీ కేవలం ఫోన్లకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. చిన్నారి రిషికప్రియ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ. 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసీపి తరపున నిసార్ అహ్మద్,డాక్టర్ తిప్పారెడ్డిలు బాధిత కుటుంబాన్ని సందర్శించి ఆర్థిక సాయం చేసి ఆదుకుంటారన్నారు. వైసీపి,బిఎస్పీ, కమ్యూనిస్టు పార్టీ నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి గంజాయి, అక్రమ మద్యం నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకే పాటి అమరనాథ్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి,ఏపీ ఎండీసీ మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,వైస్‌చైర్మన్ జింకా వెంకటాచలపతి, జడ్పిటిసి ఉదయ్ కుమార్,రాష్ట్ర మేధావుల ఫోరం వైఎస్ఆర్సిపి కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,వైసిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఏ కరీముల్లా,సీనియర్ నాయకులు దండు శేఖర్ రెడ్డి,మయూరి రఘునాథరెడ్డి,ఆవుల మల్లికార్జున,వైసిపి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి,నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు పోతుబోలు నాగరాజ, వైసిపి మండల కన్వీనర్ దండు కరుణాకర్ రెడ్డి,వైస్ ఎంపీపీలు రమణ,నందిని తాజ్,సర్పంచ్ మహేష్‌బాబు,సిద్ధల వేమారెడ్డి,కౌన్సిలర్లు బొమ్మాడి రామకృష్ణారెడ్డి,ప్రసాద్‌బాబు,ఈశ్వర్ నాయక్, రెహమాన్,పార్టీముఖ్యనాయకులు శీలం రమేష్, దండు రామాంజులు,రఫీ,చిప్పిలి మల్లికార్జున రెడ్డి, సోమశేఖర్ రెడ్డి,కోటూరి ఈశ్వర్,సిద్ధల విశ్వనాథ్ రెడ్డి,ఆవుల సోమశేఖర్ రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు,నాగార్జున నాయుడు, చరణ్, నరసింహులు నాయుడు,చెన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఇంఛార్జి సర్పంచ్‌ని పరామర్శ

– ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసిన తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక గ్రామ పంచాయతీ మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ని మాజీ ఎంపీ తులసిరెడ్డి పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మాజీ ఇంఛార్జీ సర్పంచ్ గాయపడ్డారు. గురువారం తులసిరెడ్డి, ప్రమాద సంఘటనపై, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డా.సుబ్రమణ్యం, నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్ర నాథ్ రెడ్డి, బండారు వెంకటేష్, సుబ్బారెడ్డి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్‌లో ముసల్ రెడ్డి పల్లె బాలిక ప్రతిభ



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కలసపాడు మండలం ముసల్ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన తురక దీపికా ప్రతిభ చాటారు. గ్రామానికి చెందిన తురక పద్మ కుమార్తె అయిన దీపికా నెల్లూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతూ జెఈఈ మెయిన్స్ పరీక్ష రాశారు. పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి అడ్వాన్స్‌కు ఎంపికయ్యారు. గతంలో ఆమె సోదరుడు తురక అమరీశ్వర్ కూడా జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచి అడ్వాన్స్‌కి ఎంపికయ్యారు. తమ గ్రామానికి చెందిన విద్యార్థిని జేఈఈ మెయిన్స్ కు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు...

# చత్రపతి శివాజీ నేటి తరానికి ఆదర్శం




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** చత్రపతి శివాజీ మహారాజ్ ధైర్య సాహసాలు, పరాక్రమంలో నేటి తరానికి ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారంచత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కడప రోడ్డు లోని చత్రపతి శివాజీకూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత జాతి వీరత్వానికి ప్రతీక చత్రపతి శివాజీ మహారాజ్ అని ,తన మతాన్ని కాపాడుకుంటూ పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు, దీశాలి,రాజనీతిజ్ఞుడుశివాజీని వారు కొనియాడారు. పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజు అన్నారు .కార్యక్రమంలో కొట్టే జయరాము, పాశం అనిల్, రామిశెట్టి రామకృష్ణ, వాసు ,రాఘవ, నరసింహ, పోలయ్య ,రవి, సుబ్బరాయుడు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# భారతజాతి వీరత్వానికీ ప్రతీక ఛత్రపతి శివాజీ

– జనసేన నేత దాసరి రవిశంకర్

**వేంపల్లె మేజర్‌న్యూస్:** భారతజాతి వీరత్వానికీ ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ అని జనసేననేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. గురువారం శివాజీ మహరాజ్ జయంతిని జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ శౌర్యం,పరాక్రమం,ధర్మ పరిపాలనకు చిహ్నమైనమహావీరుడుఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం యువతకు ఆదర్శమన్నారు. తనమతాన్నికాపాడుకుంటూనే పరమత సహనంతో రాజ్యాన్ని పాలించినలౌకికదృకృథంగల మహానేతగాచరిత్రలో చిరస్థాయిగానిలిచారన్నారు. కార్యక్రమంలోనాగమల్లికార్జున,రమేష్‌రెడ్డి,కృష్ణ,వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



# బి.ఎడ్ కళాశాలలు తరగతులు నిర్వహించకుండా పరీక్షలు నిర్వహించడం దారుణం

**బి.ఎడ్ కళాశాలకు తరగతి గదులు, అధ్యాపకులు, లైబ్రరీ, ఆఖరికి బిల్డింగ్ కూడా వుండవు - వైవియు వైస్ ఛాన్సెలర్ బెల్లంకొండ రాజశేఖర్‌కి వినతిపత్రం - ఆల్ ఇండియా బంజారా విద్యార్థి సంస్థ జిల్లా అధ్యక్షులు రమావత్ జగన్ నాయక్**

**కడప మేజర్‌న్యూస్ :** వైవియు పరిధిలోని బి.ఎడ్ కళాశాలకు తరగతులు నిర్వహించకుండా పరీక్షలు నిర్వహించడం సమంజసం కాదని ఆల్ ఇండియా బంజారా విద్యార్థి సంస్థ కడప జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్ అన్నారు. గురువారం వైవియు లోని పరిపాలన భవనం నందు వైస్ ఛాన్సెలర్ బెల్లంకొండ రాజశేఖర్ కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బి.ఎడ్ కళాశాలలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిభందనలను ఏ ఒక్కటి పాటించడం లేదు. వైవియు పరిధిలోని బి.ఎడ్ కళాశాలలో ఒక్క చోట కూడా అధ్యాపకులు లేరు, తరగతి గదులు వుండవు, లైబ్రరీ గాని ఏమి లేకుండా ఆఖరికి కళాశాల పేరు గల బోర్డు కూడా ఉండదు. బిల్డింగ్ లు కూడా లేకుండానే అడ్మిషన్స్ నిర్వహించుకొంటున్నారు. అడ్మిషన్ కు 70 వేల రూపాయలు అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బయటి రాష్ట్రాల వారికీ అమ్ము



కొంటున్నారు. ఇలా పాఠశాల విద్యను వ్యాపారం చేసే ఈ సంస్థల ఆగడాలను ఆపాలని, తరగతులను నిర్వహించ కుండానే పరీక్షలని నిర్వహించడం వైవియు అధికారుల తీరు సరైంది కాదు. తక్షణమే ఆయా కళాశాల పై చర్యలు తీసుకోవాలని, 2026-27 విద్యా సంవ త్సరంనకు బి.ఎడ్ అడ్మిషన్స్ అనుమతించకుండా ఆపి, కళాశాల విద్యను కాపాడాలని మనవి. ఈ కార్యక్రమంలో నాయకులు నందకిషోర్, ఉషన్ వలి తదితరులు పాల్గొన్నారు..

## అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంతో రక్తహీనత నివారణకు చర్యలు

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండల పరిధిలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అనీమియా ముక్త్ భారత్ (ఏఎంబి) కార్యక్రమాన్ని ర్ బి ఎస్ కే పరిధిలో విస్తృతంగా అమలు చేస్తూ ప్రజల్లో హీమోగ్లోబిన్ ( హెచ్ బి ) స్థాయిల పెంపుకు చర్యలు కొనసాగుతున్నాయి. 0 నుండి 49 సంవత్సరాల వయస్సు గల మహిళలు, పురుషులు మరియు ముఖ్యంగా యువతలో ఐరన్ లోపం వల్ల కలిగే రక్తహీనత సమస్యను పూర్తిగా నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంది. ఈ కార్యక్రమం కింద ముఖ్యంగా 10 నుండి 19 సంవత్సరాల వయస్సు గల కిశోరులు, గర్భిణీ స్త్రీలు (అంటేనేటల్ ), ప్రసవానంతర తల్లులు (పోస్టునాటల్ ), మెనోపాజ్ దశలో ఉన్న మహిళ



లకు ప్రత్యేక శ్రద్ధతో సేవలు అందిస్తున్నారు. రక్తహీనత నివారణకు ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలను పంపిణీ చేయడంతో పాటు, సమతుల్య ఆహారం గురించి అవగాహన కల్పిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి సోమవారం మరియు గురువారం వారానికి రెండు సార్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అదేవిధంగా హైస్కూల్స్, జూనియర్ కళాశాలలు మరియు ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, పోషకాహారంపై సూచనలు ఇస్తూ అవసరమైన మందులు అందిస్తున్నారు. సమాజంలో ఎవరూ ఐరన్ లోపంతో బాధపడకుండా, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేయించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని లింగాల ప్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ( సిహెచ్ఓ ) రాళ్లబండి సంపత్ రంగనాథ్ వెల్లడించారు. ఆయన ఇటీవల స్వచ్ఛంద విరమణ ( వి ఆర్ ఎస్ )కు దరఖాస్తు చేసినట్లు ఆయన తెలిపారు.

## జీవ వనరుల కేంద్రాల ఏర్పాటు కోసం ప్రత్యేక శిక్షణ

రైతు సాధికార సంస్థ డిపిఎం ఎస్.ప్రవీణ్ కుమార్

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతు సాధికార సంస్థ ద్వారా అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా, తిరుపతి రీజినల్ ట్రైనింగ్ సెంటర్‌లో జీవ వనరుల కేంద్రాల ఏర్పాటు కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్ కడప జిల్లా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సిద్దిగారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడంతో పాటు రైతులకు అవసరమైన సహజ వ్యవసాయ ఇన్‌పుట్స్‌ను గ్రామ స్థాయిలోఅందుబాటులోకితీసుకురావడం లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ రంగంపై ఆసక్తి కలిగిన యువత,వ్యవసాయ ఆధారిత వ్యాపారాలు ప్రారంభించాలనుకునే ఉద్యమదా రులు పాల్గొనవచ్చు. శిక్షణ కార్యక్ర మంలో జీవామృతం, ఘనజీవామృతం, బీజామృతం వంటి ప్రకృతి వ్యవసాయ ఇన్‌పుట్స్ తయారీ విధానం, నిర్వహణ పద్ధతులు, నాణ్యత ప్రమాణాలు, వ్యాపార అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించబడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయిలో సహజ




వ్యవసాయ వనరుల ఉత్పత్తి పెరిగి, రైతులకు తక్కువ ఖర్చుతో స్థిరమైన సాగు చేయడానికి సహకారం అందుతుంది. శిక్షణ కార్యక్రమంలో పాల్గొనదలచిన ఆసక్తి గల వారు కడప లోని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, రైతు సాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని డిపిఎం కోరారు

## అట్టహాసంగా ఎస్టీయు జిల్లా కార్యాలయం ప్రారంభం

– ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహా రెడ్డి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలోని టీవీ రెడ్డి ఎస్టీయు డివిజనల్ కార్యాలయంలో ఎస్టీయు జిల్లా కార్యాలయాన్ని మాజీ శాసన మండలి సభ్యులు, ఆలిండియా సెకండరీ టీచర్స్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి నరసింహ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఎందరో ఎస్టీయు నాయకుల త్యాగ ఫలితంగా ఈ భవనం నిర్మించబడిందని, ఉపాధ్యాయులకు నిత్యం ఎస్.టి.యు సేవలు ఈ భవనం నుండి అందించినపుడే మునుపటి ఎస్టీయు నాయకుల కష్టానికి సార్థకత లభిస్తుందన్నారు. ఈ భవన నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించి అసువులు బాసిన కీర్తిశేషులు కామ్రేడ్ టీవీ రెడ్డి పేరుమీద టీవీ రెడ్డి ఎస్టీయు భవనంగా నామకరణం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులైన శివారెడ్డి, మధుసూదనలను వారి స్థానాలలో కూర్చోబెడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులైన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ పి.ఆర్.సి కమిటీ ఏర్పాటు, ఐ.ఆర్.మంజూరు, బకాయిల చెల్లింపులు,సిపిఎస్ రద్దు తదితర ఉపాధ్యాయ, ఉద్యోగ న్యాయపరమైన డిమాండ్లను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక పరమైన డిఏ బకాయిలు,మెడికల్ రీయంబర్స్మెంట్ ,సంపాదిత సెలవుల బకాయిలు,పెండింగులో ఉన్న ఏ.పీ.జి.ఎల్.ఐ,పిఎఫ్ లోన్స్ అలాగే పదవి విరమణ చేసిన వారి ఫైనల్ పేమెంట్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అంకం శివారెడ్డి,పోకల మధుసూదనలు మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ ను వెంటనే నియమించి,ఐఆర్ 30 శాతం ఇవ్వాలని లేనిపక్షంలో ఎస్టియు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు దశల వారి ఉద్యమంలో భాగంగా ఈనెల 25వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. 2001 సెప్టెంబర్ 1 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమాకం పొందిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, పోలీసు




లను పాత పెన్షన్ పరిధిలోకి తీసుకు రావాలని డిమాండ్‌చేశారు. పదవీవిరమణచేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన గ్రాడ్యుటిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్లకు చెల్లించవలసిన నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కడియాల మురళి,రాష్ట్ర కార్యదర్శి మోహన్, ఎస్టీయు నాయకులు నాయకులు ఢిల్లీ ప్రసాద్ ,గిరిధర్‌నాయక్,రాజారెడ్డి,నరసింహులు, అయూబ్ ,శ్రీనాథ్, లింగమూర్తి,అశోక్ బ్రహ్మ నందం, రమాదేవి, కుసుమ,అంజలి,మోహన్ కుమారి, వహీదా, తులసి దాస్, సాంబశివ,రామమూర్తి నాయక్, ఆంజనేయులు, ఎల్లారెడ్డి, ప్రభాకర్,శేఖర్ రెడ్డి,ప్రమోద్, రెడ్డెప్పరెడ్డి, గోపాల్,శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్ రెడ్డి,ఎల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి ,వెంకటశివ,మోహన్,నాగమోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి శ్రావణిరెడ్డికి ఐఏఆర్ఐలో డాక్టరేట్ పట్టా

– శ్రావణి రెడ్డికి అభినందనలు తెలియజేసిన అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఢిల్లీవిశ్వవిద్యాలయం నందు ప్రఖ్యాతిగాంచిన ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఏఆర్ ఐ ) నుండి "దక్షిణ భారతదేశ గ్రామీణ కూలీల పోషక స్థితిపై విశ్లేషణాత్మక పరిశోధన" చేసినందుకుగాను శెట్టిపల్లి శ్రావణి రెడ్డి డాక్టరేట్ పట్టాను అందుకు న్నారు. ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ చేతుల మీదుగా ఆమెకు ఈ డాక్టరేట్ పట్టా ప్రదానం చేయబడింది. శెట్టిపల్లి శ్రావణిరెడ్డి గతంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో గోల్డ్ మెడల్ సాధించడం విశేషం. అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం బండపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డిపల్లె వీరి స్వగ్రామం. ఆమె తండ్రి వెంకటకృష్ణారెడ్డి లక్కిరెడ్డిపల్లిలోని వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా సేవలందిస్తున్నారు. తల్లి వేదవతి సాధారణ గృహిణి. శెట్టిపల్లి శ్రావణి రెడ్డి వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పద్ధతులు, శాస్త్రీయ ఆవిష్కరణలను రైతులకు చేరవేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణాభివృద్ధితో పాటు రైతుల జీవన ప్రమాణాల మెరుగుదలకు తన పరిశోధనలు దోహదపడతాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రావణి రెడ్డి కి డాక్టరేట్ పట్టా రావడం పట్ల అఖిల భారత రెడ్డి సంఘము రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి గురువారం శ్రావణి రెడ్డి ని ఫోను ద్వారా అభినందనలు తెలియజేశారు.

## పశువైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం లో వున్న శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల, ప్రొద్దుటూరు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం దేవగుడి గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం సందర్భంగా ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ శిబిరంలో మొత్తం 40 కేసులకు గైనకాలజీ, మెడిసిన్ మరియు శస్త్రచికిత్స సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్యసేవలు అందించబడినవి. అదనంగా పశువులకు ఉచితపురుగుమందు (డీవార్మింగ్) కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామీణ రైతులకుపశుసంరక్షణ,సమతుల ఆహారం, వ్యాధి నిరోధక చర్యలు శుభ్రతపై అవగాహనకల్పించబడింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త డాక్టర్ డి. ఇందిరా, డాక్టర్ సుధాకర్, డాక్టర్ జాన్ సుధాకర్, డాక్టర్ భార్గవి, డాక్టర్ వంశీ, డాక్టర్ అంజలి, ఎన్.ఎస్.ఎస్ స్వచ్ఛంద సేవకులు చురుకుగా పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. గ్రామస్థులు ఈ ప్రత్యేక శిబిరానికి విశేషస్పందన చూపిస్తూపశువైద్యకళాశాల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఎర్రగుంట్లలో శనగల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**– మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్‌కు రైతు సంఘం ఎర్రగుంట్ల మండల సమితి వినతి**



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** శనగ కొనుగోలు కేంద్రాలు స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి సుబ్బారెడ్డి అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో శనగలు కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో పాటు ప్రభుత్వమే మద్దతు ధర క్వింటాకు రూ.5875 కొనుగోలు చేయాలని అన్నారు. దళారులు తక్కువ ధరకే పంట కొనుగోలు చేస్తూ దోపిడి చేస్తున్న ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. జమ్మలమడుగు నియోజకవర్గం లో ఎర్రగుంట్ల మండలంలో రైతులు దాదాపు 90 శాతం పప్పు శనగ పంటలు మాత్రమే సాగు చేశారని గుర్తు చేశారు. ప్రకృతి అనుకూలించి దిగుబడి ఎకరాకు 9 నుంచి 12 క్వింటాలు రావడం జరిగిందని అన్నారు. పంట దిగుబడి బాగా వచ్చిందని రైతుల ముఖంలో సంతోషం లేదని అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం ద్వారా దళారులు పంటను క్వింటా రూ.4800 మంచి రూ.5 వేల రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు కూడాశనగలు అమ్ముకోవడం జరిగిందని అన్నారు. సన్న చిన్న కారు రైతులు పంటను పండించేందుకు చేసిన అప్పులు తీర్చాలన్న తపనతో తమ పంట ఉత్పత్తులను దళారులకు అమ్ముకునేందుకు సిద్ధపడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎర్రగుంట్లలో శనగలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భవాని శంకర్, రైతులు ప్రతాప్ రెడ్డి, వీర శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి, విశ్వ ప్రసాద్ రెడ్డి, బి. ప్రతాపరెడ్డి, ముని రెడ్డిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 1న భూతపురి 89వ జయంతి



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** 'మహాకవి' 'శతావధాని' డావ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ మెమోరియల్ ట్రస్ట్ మరియు అల్లసాని పెద్దన సాహిత్యపీఠం ఆధ్వర్యంలో మార్చి 1న భూతపురి 89వ జయంతి మహోత్సవాన్ని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ట్రస్టు అధ్యక్షులు డావ భూతపురి శివరామ సురేంద్ర శర్మ, కార్యదర్శి డావ భూతపురి గోపాంకృష్ణ శాస్త్రి తెలిపారు. డావ భూతపురి సుబ్రహ్మణ్యశర్మ బహుముఖ ప్రతిభాశాలి అని, కవిగా, అవధానిగా, జ్యోతిష వాస్తు శాస్త్రజ్ఞులుగా రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో పేరుప్రతిష్ఠలు సంపాదించుకున్నారన్నారు. 1938 ఫిబ్రవరి 14 న కడప జిల్లాలోని తప్పేట్ల కొత్తపల్లెలో జన్మించిన ఆయన 2002ఫిబ్రవరి 16నస్వర్గస్థులయ్యారన్నారు. ఆయన అయిదు దశాబ్దాలపాటు సాహితీసేవ చేసి పరమార్థశ్రీ, శ్రీమదాంధ్రాభ్యుదయం, శ్రీకృష్ణభారతం, శ్రీకృష్ణ రక్షణమ్, భూతపురి రామాయణం వంటి అనేక మహాకావ్యాలు రచించారన్నారు. 2 శతావధానాలు, సుమారు 160 అష్టావ ధానాలు చేసి అవధాన రంగంలోనూ తనదెఎన ప్రత్యేకతను చాటుకున్నార న్నారు. ఆయన సాహితీసేవను గుర్తించి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించిందన్నారు. రసజ్ఞులు గజారోహణం, గండపెండేరం, స్వర్ణ హస్తకంకణం వంటి సత్కారాలతో,అవధానవాచస్పతి, ఉభయ కవిసార్వభౌమ వంటి బిరుదులతో గౌరవించారన్నారు. మార్చి 1వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే ఈ జయంతి మహోత్సవంలో డావ భూతపురి 22వ స్మారక సాహిత్య పురస్కారాన్ని ప్రసిద్ధ సాహితీవేత్త, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ విశ్రాంతతెలుగుశాఖాధ్యక్షులుఆచార్యకెసర్వోత్తమరావుకు అందజేయనున్నట్లు, ఆయనను రూ.10,116/- నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సత్కరిస్తున్నట్లు తెలియజేశారు. ఆయన 70 కి పైగా రచనలు చేయడంతో పాటు 18 తమిళ గ్రంథాలను ఇతర మిత్రులతో కలసి తెలుగులో మాత్రా ఛందస్సులో అనువదించారన్నారు. అన్నమయ్య సాహిత్యంపై వివిధ కోణాల్లో పరిశోధించడమే కాక పరిశోధక విద్యార్థులతోకూడా చేయిం చారన్నారు.

# మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలపు వేతనాలు వెంటనే ఇవ్వాలి

**– ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) డిమాండ్**



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** గత సంవత్సరం జూలై 13 నుండి 22 వరకు వేతనాలు పెంచాలని మున్సిపల్ ఇంజినీరింగ్,శానిటేషన్ వర్కర్స్ 10 రోజులపాటు సమ్మె చేశారన్నారు.సమ్మె కాలపు జీతాలు ఇవ్వాలని గురువారం ప్రభుత్వానికి ఇచ్చిన 137 జి.ఓను కమీషనర్ రమాదేవికి అందజేసి 12వ పి.ఆర్.సి అమలయ్యేలా ప్రభుత్వానికి నివేదిక పంపాలని విజ్ఞప్తి చేశారు.వచ్చే వేతనాలలో సమ్మె కాలపు వేతనం కలిపి ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు జి. వెంకటేష్,వర్ల శివ కూమర్లు కోరారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పనిముట్లు ఇవ్వకుండా పరిశుభ్రత ఎలా సాధ్యమో అధికారులు చెప్పాలని తెలిపారు.మున్సిపాలిటీలో వర్కర్లకు పరకలు,పనిముట్లు,కొంకి పారలు, ఇవ్వాలన్నారు. రిటైర్డ్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిరట్స్ ఇవ్వాలని,పట్టణ జనాభా కనుగుణంగా కొత్త వర్కర్స్‌ను తీసుకోవాలని,రిటైర్డ్ అయిన వర్కర్ కుటుంబంలో ఒకరికి ఉపాధి ఇవ్వాల న్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ గోపాల్, వెంకటరమణ, రామకృష్ణ, రామాంజులు ,శ్రీరాములు,సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.కె దూరవిద్యా కేంద్రం ద్వారా డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తు

**– యూజీసీ గుర్తింపు పొందిన యూనివర్శిటీ కోర్సులతో ఉద్యోగావకాశాలు – మదనపల్లె స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కె.బాషా వెల్లడి**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఎస్.కె.దూరవిద్యా కేంద్రం ద్వారా డిగ్రీ కోర్సులలో ప్రవేశాలకు డ్రాపౌట్స్,నిరుద్యోగులు డిగ్రీ పూర్తి చేసుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చునని స్టడీ సెంటర్ కో – ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కే బాషా తెలిపారు.యూజీసీ రీకనైజ్డ్ యూనివర్శిటీ నుండి డిగ్రీ కోర్సులను పూర్తి చేసుకోవడం ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని సూచించారు.మదనపల్లె స్టడీ సెంటర్ నుండి బి.ఏ,బి.కామ్,బి.కామ్ (కామర్స్,సైన్స్), బి.ఎస్సీ, బీబీఏ, ఎం.ఏ,యంఏస్సీ (ఆల్), ఎంబిఏ, బి.టెక్ కోర్సుల్లో విఫలమైన,నిలిపి వేయబడిన విద్యార్థుల కోసం వన్ సిట్టింగ్ కోర్సు ఏఎన్ఎం, జీఎన్ఎం, బి.ఏస్సీ నర్సింగ్ పారాబుల్ కోర్సులు,అన్ని నర్సింగ్ కోర్సులకుఅడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇందుకోసం నేటి నుంచి మార్చి 31 వరకు అర్హులైనవారుదరఖాస్తుచేసుకోవచ్చని చెప్పారు. మరిన్నివివరాలకుడాక్టర్ఎస్.కె.బాషా70933 73386,7382734386 అగర్త స్ట్రీట్,జామియా మస్జీద్ పక్కన,మదనపల్లెలోసంప్రదించాలని సూచించారు.



# విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఏటూరు సమీపంలో ఏటూరు గ్రామానికి చెందిన సురారెడ్డి అనే రైతు గేదె విద్యుత్ షాక్ తో బుధవారం మృతి చెందింది. దీని విలువ 80000 పైగా ఉంటుందని రైతు వాపోయాడు. గేదెను మేతకు తీసుకెళుతుండగా గ్రామ సమీపంలో ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఉన్న లైనుకు తగలడం తో అక్కడికక్కడే మృతి చెందిందని రైతు తెలిపారు. ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని రైతు కోరాడు.



# చిన్నారి రిషికప్రియ మృతికి టిడిపి కొవ్వొత్తులతో నివాళి

**– నిందితుడు ఆత్మహత్యతో బాధిత తల్లితండ్రులు,ప్రజలు హర్షం – రాష్ట్ర టిడిపి చేనేత నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** చిన్నారి రిషికప్రియ మృతికి నివాళులర్పిస్తూ బుధవారం సాయంత్రం మదనపల్లె పట్టణం 34,34 వార్డుల ప్రజలతో కలసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర చేనేత నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నీరుగట్టువారిపల్లె కట్లాటపల్లిలో సంఘటన జరిగిన ప్రదేశం నుండి టమోటో మార్కెట్ యార్డ్ వరకు మహిళలతో కలసి బొమ్మిశెట్టి పురుషోత్తం కాండిల్స్ చేతపట్టి,నినాదాలు చేస్తూ అన్నా క్యాంటీన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ కొనసాగించారు.అనంతరం మహిళలచే సియం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించడంతో పాటు బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో కూటమి ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడే వారికి చట్టం ఏలాంటి శిక్ష విధిస్తుందో పదేపదే ప్రభుత్వం, ముఖ్యమంత్రి,మరియు హోం మంత్రితో పాటు పోలీసు వ్యవస్థ హెచ్చరికలను గుర్తుకు తెచ్చుకున్న నిందితుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం పట్ల నారీ లోకం హర్షం వ్యక్తం చేయడంతోపాటు బాధిత కుటుంబానికి న్యాయం జరిగిందని అంతేకాకుండా చిన్నారి ఆత్మకు శాంతి కలిగిందన్నారు .ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని, గంజాయి మత్తు నుంచి తేరుకున్న నిందితుడు, భవిష్యత్తును ఊహించుకుని భయపడి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. కాగా కాట్లాటపల్లి రోడ్లో జరిగిన సంఘటనలో బాధిత కుటుంబానికి, విషయం వెలుగులోకి వచ్చినప్పటి నుంచి చిన్నారి అంతిమ సంస్కారాలు పూర్తిచేసే వరకు అన్నివిధాలుగా అండగా ఉండి భరోసా కల్పించిన బొమ్మిశెట్టి పురుషోత్తం సహ కారాన్ని వార్డు ప్రజలు అభినందించారు. అలాగే ప్రభుత్వం కూడా బాధిత చిన్నారి కుటుంబానికి పూర్తి స్థాయిలో ఆదుకోవడం జరుగుతుం దన్నారు.ఈ సందర్భంగా బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ మదనపల్లెలో జరిగిన చిన్నారి మృతిని తీవ్రంగా ఖండిస్తూ,ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరుగకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్న చోటుచేసుకోవడం బాధాకర మన్నారు.రాష్ట్రంలో మహిళలు ఆడపిల్లల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.చిన్నారి హత్యకు కారకుడైన నిందితుడు ఆత్మహత్య చేసుకుని చనిపోవడం సమంజస మేనని,దీనిని ప్రజలంతా స్వాగతిస్తున్నారన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాధిత కుటుంబానికిన్యాయంచేయడంతోపాటు ఇలాంటి ఘటనలుపునరావృతంకాకుండా ప్రభుత్వ యంత్రాంగం స్పష్టమైన వైఖరిని అవలంభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోసురేంద్ర,భాస్కర్, సురేష్, ద్వారకనాథ్, ఆదినారాయణ, జనార్ధన్, చంద్రమోహన్, జాఫరున్నిషా,హసీనా,రెడ్డి బూ,అమరనాథ్, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, కృష్ణాదేవి,స్థానిక ప్రజలు, కూటమిపార్టీలనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రేమాలయం ఆశ్రమానికి కుర్చీలు పంపిణీ

**రామాపురం, మేజర్‌న్యూస్;** బండపల్లి ప్రేమలయం ఆశ్రమం నందు లింగుట్ల చెన్నయ్య నాయుడు,లింగుట్ల సుధా రాణి కుమార్తె లింగుట్ల లేఖశ్రీ పుట్టిన రోజు సందర్భంగా వారి తల్లి తండ్రుల ఆర్థిక సహాయంతో వృద్ధుల కోసం 8 కుర్చీలను ఆశ్రమం నిర్వాహకులు సుబ్బయ్య గారికి అందజేయడం జరిగిందనిసమాజసేవకులుచాన్‌బాషా మాట్లాడుతూ ఆశ్రమం నిర్వాహకులు సుబ్బయ్య వృద్ధుల కోసం కుర్చీల కొరత ఉందని దాతల సహాయంతో అందజేయాలనీ తెలుపగా లింగుట్ల చెన్నయ్య నాయుడు, లింగుట్ల సుధా రాణి ఆర్థిక సహాయం తో పంపిణీ చెయ్యడం జరిగిందని తెలిపారు అనంతరం సుబ్బయ్య మాట్లాడుతూ మా ఆశ్రమములో వృద్ధుల కోసం కుర్చీలను అడిగిన వెంటనే ఇచ్చిన దాతలకు మా ఆశ్రమం మేనేజ్మెంట్ తరపున ధన్యవాదాలుతెలుపుకుంటున్నామని తెలిపారుకార్యక్రమములో కుటుంబ సభ్యులు గజేంద్రనాయుడు, శ్రీనివాసులు నాయుడు,ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.



# బి.టి.కళాశాలలో డ్రాఫ్ట్ నేషనల్ యూత్ పాలసీపై వర్క్ షాప్

– యువజన పాలసీపై సూచనలు,సలహాలు అందించిన ప్రముఖులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక చారిత్రాత్మక బిసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా యువజన శాఖ ఆధ్వర్యం లో గురువారం డ్రాఫ్ట్ నేషనల్ యూత్ పాలసీ – 2025పై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల,శ్రీనివాస డిగ్రీ కళాశాల, మిట్స్,జె.ఎన్.టియు ఇంజనీరింగ్ కళాశాలల నుండి విచ్చేసిన విద్యార్థులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్స్ ద్వారా జాతీయ యువజన పాలసీపై తమ సూచనలు సలహాలు అందించారు.ఈ కార్యక్రమానికి జిల్లా యువజన శాఖ మేనేజర్ (స్టెప్) వి.వి.సుబ్బరాయుడు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో 140 కోట్ల జనాభా ఉండగా అందులో దామాషా ప్రకారం ప్రపంచం దేశాల్లోనే అన్నింటికన్నా అత్యధికంగా 56 కోట్ల మంది యువత భారతదేశంలో ఉన్నారని,ఈ యువత కోసం కేంద్ర యువజన సర్వీసుల శాఖ అలాగే రాష్ట్ర యువజన శాఖ వాళ్లు (స్టెప్) వాళ్లు రూపొందించిన డ్రాఫ్ట్ నేషనల్ పాలసీ 2005పై ఈ ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించి యువత సూచించిన సలహాలు సూచనలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు పంపిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇండియన్ బ్యాంక్ రిటైర్డ్ జోనల్ మేనేజర్ డాక్టర్ బి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో తక్షణ ఉపాధి కోరుకునేవాళ్లకు,అంకుర సంస్థలు ప్రారంభించి ఎంటర్ప్రెన్యూర్లుగా ఎదగాలనుకునేవాళ్లకు,పరిశోధనవైపు వెళ్లేవాళ్లకు ప్రత్యేకమైన అవకాశాలను కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బి.టి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మలిగి రాఘవరెడ్డి,అధ్యాపకుడు డాక్టర్ శ్రీనివాస్ డేరంగుల,యూత్ ఆఫీసర్ ఎన్.వై.కె ప్రదీప్,జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ చంద్రశేఖర్,స్టెప్ సిబ్బందివి.వి.నారాయణ,అబ్బాస్ వల్లి,టి.నాగయ్య, పల్గుణ కుమార్ పెద్దఎత్తున విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమం చివరలో ప్రజెంటేషన్ ఇచ్చిన యువకులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు

# విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

అధ్యక్షుడు మల్లు సుబ్బ నరసారెడ్డి



**పుల్లంపేట, మేజర్ న్యూస్;** పుల్లంపేట ఎస్బివిడి సభా ప్రాంగణము నందు కడప పుష్పగిరి హాస్పిటల్ వారి సహకారంతో విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం పుల్లంపేట వారి ఆధ్వర్యంలో ఈనెల 22 అనగా ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది . కావున మండల పరిధిలోని కంటి పరీక్షలు చేయించుకోదలచినటువంటి వారు ఆదివారం హాజరయ్యి ఉచిత కంటివైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఎవరైతే ఆపరేషన్కు అర్హత కలిగి ఉంటారో వారిని అదే రోజు కడప పుష్పగిరి హాస్పిటల్ తరలించి ఉచిత ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను విభిన్న ప్రతిభావంతుల సంఘము ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినదని సంఘ అధ్యక్షుడు మల్లు సుబ్బనరసారెడ్డి తెలియజేశారు. ఈకార్యక్రమమునందు రాజంపేట అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా,పుల్లంపేట సంఘ ఉపాధ్యక్షులు వాహిద్, కోశాధికారి నరసింహులు, శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, రెహ్మాన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి బాలాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కొత్త బిల్డింగ్ ప్రారంభం

ముక్కా వరలక్ష్మి, ముక్కా విశాల్ రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** శ్రీ సాయి బాలాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నూతన బిల్డింగ్ ను ముక్కా వరలక్ష్మి , ముక్కా విశాల్ రెడ్డి ప్రారంభోత్సవానికి హాజరైనారు. ఈసందర్భంగా కొత్త కోడూరు కామిశెట్టి నగర్‌లోని శ్రీ సాయి బాలాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కొత్త బిల్డింగ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ పోకల బాబు, డైరెక్టర్ ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ,వారి తనయుడు ముక్కా విశాల్ రెడ్డి లు హాజరై రిబ్బన్ కట్ చేసి బిల్డింగ్ ను ప్రారంభించారు.ఈసందర్భంగాఆమె మాట్లాడుతూ విద్యార్థులుసౌకర్యవంతమైన, ఆధునిక వాతావరణంలో చదువుకోవడం ద్వారా ఉత్తమ ప్రతిభను సాధిస్తారు.శ్రీ సాయి బాలాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన, ఆధునిక విద్యను అందిస్తుందని అన్నారు.అలాగే పిల్లలు ఇక్కడ ఎటువంటి స్ట్రెస్ లేకుండా నాణ్యమైన విద్యను పొందుతారన్నారు. ఇది అభినందించదగిన విషయంఅని ఆమెపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జయప్రకాశ్,కూటమినాయకులు కార్యకర్తలుఅభిమానులుతదితరులుభారీగా పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ విద్యాలయలో జిల్లాస్థాయి ప్రేరణ కార్యక్రమం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :**
భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖలోని పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం ఒక అనుభవపూర్వక అభ్యాస కార్యక్రమాన్ని ప్రేరణ పేరుతో ప్రారంభించింది.ఇందులో పాల్గొనే వారందరికిఅర్థవంతమైనస్ఫూర్తిదాయకమైన అనుభవాన్ని అందించడం,తద్వారా వారిని నాయకత్వ లక్షణాలతో సాధికారపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. చిత్తూరు జిల్లా స్థాయి ప్రేరణ కార్యక్రమం గురువారం వలసపల్లెలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 1768 బాలికలు 1113 బాలురు మొత్తం 2881 మంది విద్యార్థినీ, విద్యా ర్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో ఒక్కొక్క విద్యా లయం నుంచి ఎన్నికైన ఒక బాలిక,ఒక బాలుడు చొప్పున 136 మంది విద్యార్థులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. స్వాగత అనంతరం దీప ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్. సురేంద్రన్ పిజిటి ఇంగ్లీష్,యం. లక్ష్మీనారాయణ పిజిటి కంప్యూటర్ సైన్స్,డాక్టర్ బి.చంద్రశేఖర్ రెడ్డి తెలుగు అధ్యాపకులు కార్యక్రమ వివరాలను గురించి తెలియజేశారు.తదుపరి ప్రేరణ కార్యక్రమాన్ని గురించి దృశ్యమానం (వీడియో) ప్రదర్శించారు.హాజరైన136 మంది విద్యార్థినీ విద్యార్థులు క్రింది విభిన్న కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రేరణ విద్యాలయ ప్రత్యేక శిక్షణకు నన్ను ఎందుకు ఎంపిక చేయాలి,భారతదేశం పట్ల నా దార్శనికత, వికసిత్ భారత్అనే అంశాలపై వ్యాసరచన,కవితా రచనలు మరియు కథలు తెలుగు మరియు ఆంగ్ల భాషల్లో వ్రాశారు.మరియుపై అంశాల్లో చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు అత్యధికంగా పాల్గొన్నారు. అందులో నుంచి అత్యుత్తమ ప్రదర్శననిచ్చిన 15 మంది బాలికలను,15 మంది బాలురను మౌఖిక పరీక్షకు ఎన్నుకొని వారి విషయ పరిజ్ఞాన స్థాయిని పరీక్షించి వారి వివరాలను ప్రేరణ పోర్టల్ నందు పొందు పరిచారు.ఇందులో నుంచి ఎన్నికైన ఒక అబ్బాయి ఒక అమ్మాయిని ఒక వారం రోజుల అనుభవపూర్వక అభ్యాస కార్యక్రమానికి గుజరాత్ రాష్ట్రంలోని మెహ్సానా జిల్లాలోని పురాతన చారిత్రక పట్టణం వాద్‌నగర్ కుపంపించడం జరుగు తుందన్నారు.ఇది యువతకు సాధికారత కల్పించడానికి రూపొందించబడిన పరివర్తన కలిగించే ఒక వారం రోజుల అనుభవ పూర్వక అభ్యాస కార్యక్రమం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల,అధ్యాపకుల మరియు నవోదయ అధ్యాపకుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది.

# ఫేర్వెల్ డే కార్యక్రమంలో పాల్గొన్న ముక్కా వరలక్ష్మి,చంద్రశేఖర్



**పుల్లంపేట, మేజర్‌న్యూస్;** పుల్లంపేట మండలం టి.కమ్మపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాల లో నిర్వహించిన ఫేర్వెల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రైల్వే కోడూరు నియోజకవర్గం టి.డి.పి ఇంచార్జ్ మరియుకు.డాచైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి తెలుగుదేశం పార్టీ నాయకురాలు ముక్కావరలక్ష్మి, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల.చంద్రశేఖర్ నాయుడు విద్యార్థులతో కలిసి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు చదువులో మాత్రమే కాకుండా సత్ప్రవర్తనలోనూ ప్రథమ స్థానము వచ్చేలా ప్రయత్నించాలని సమయపాలన, సదాచారం, మర్యాదలను పాటించడం ముఖ్యమని పిల్లలకు సూచించారు. అంతేకాకుండా మంచి మార్కులు సంపాదించి జిల్లా స్థాయిలోనూ,మొదటి మూడు ర్యాంకులు వచ్చిన వారికి ప్రత్యేక బహు మతులు అందజేస్తామని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం వలనే విద్యార్థులు విజయం సాధించగలరని,భవిష్యత్తులో దేశ సేవకు, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా మారాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో పాం శాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ సిబ్గితుల్లా, ఉపాధ్యాయులు నరసింహులు, దిగదారి మురళి, యాదవ్,రమణారెడ్డి,చందన గ్రామస్తులు ముమ్మినేని సుబ్రహ్మణ్యంనాయుడు,కాపర్లవెంకటసుబ్బ య్యానాయుడు, బత్తినవేణుగోపాల్‌రెడ్డి, తిప్పాయపల్లి భార్గవ్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలాలకు మందు పిచికారి చేసేటప్పుడు వాడవలసిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు

– ఇన్స్ క్టీ సైడ్స్( ఇండియా) లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతులు పంట పొలాల్లో పురుగులు మందు పిచికారి చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. గురువారం దువ్వూరు మండలోని నీలాపురం గ్రామం నందు జరిగిన ఇన్సెక్టిసైడ్స్ (ఇండియా)లిమిటెడ్ కంపెనీ ప్రతి నిధులు (ప్రొడక్ట్ స్టేవర్డ్ షిఫ్ డే)నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు రైతులు పురుగు మందులు వాడు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకు తెలియజేశారు.రక్షణ కల్పించే వస్త్రాలను ధరించాలి.గాలి వీచే దశలోనే పిచికారి చేయాలి.పిచికారి చేసే టప్పుడు తినడం ,త్రాగడం చేయకూడదు ప్రమాదవ షాత్తు విష ప్రభావంకలిగితే ప్రాథమిక చికిత్స చేసుకొని డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు రైతు సోదరులు, కడప జిల్లాకంపెనీ ప్రతినిధులు ఆర్.సురేష్ బాబు(ఏయం )ఎం.వి నారాయణరెడ్డి ( ఎస్ఓ ),డినరసయ్య, అమరేశ్వ రుడు ప్రతి నిధులు, రైతులు పాల్గొన్నారు.



# ముగిసిన మూడు రోజుల గంగ జాతర

## అర్ధరాత్రి అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన గంగమ్మ దేవత అమ్మవారు

- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చాందిని బండ్లు - అలరించిన ఆర్కెస్ట్రా, జబ్బర్దస్త్
- బండలాగూడు పోటీలను తిలకించిదానికి ఆసక్తి చూపిన యువత, భక్తులు
- కోలాటం, చెక్కభజనలతో మర్మోగిన జాతర ప్రాంగణం..
- తిరుగుపయనమైన చాగలగుట్టపల్లె, గొల్లపల్లె అమ్మవార్లు..



**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ :** రాయలసీమ లోనే అతిపెద్ద జాతరగా పేరుగాంచిన లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత జాతర రెండవ రోజు గురువారం మైలు తిరుణాలకు వచ్చే మూడు దారులు నిండుగా భక్తులు తరలి రావడంతో గంగమ్మ దేవత జాతర జనసంద్రంగా మారి మూడు రోజులకు ముగిసింది. అర్ధరాత్రి దాటాక తెల్లవారుజామున రెండు గంటల సమయంలో అమ్మవారు అశ్వ వాహనంపై ఆలయ ప్రాంగణం చుట్టూ ఉన్న రోడ్డుపై మంగళ వాయిద్యాలు నడుమ బాణాసంచా వేలుస్తూ భక్తుల కోలహాలతో అంగరంగ వైభవంగా దర్శనమిస్తూ మెరవనిగా ఈడిగపల్లెకు తిరుగు ప్రయాణం లో తెల్లవారేసరికి అమ్మవారు ఆలయముకు ప్రవేశించింది. పగటిపూట ఎండ తీవ్రత రోజురోజుకు పెరిగిపోతుండడంతో భక్తుల రద్దీ రాత్రి సమయంలో క్రమేపి పెరిగి అమ్మవారిని దర్శించుకోవడానికి అన్ని క్యూలైన్లు నిండిపోయాయి. రెండు రోజులపాటు గంగమ్మ దేవత అమ్మవారి దర్శనం కొరకు భక్తులు లక్షలాదిగా తరలి రావడంతో జాతర భక్త జనంతో కిక్కిరిసిపోయింది.రాయలసీమ జిల్లాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వందల సంఖ్యలో చాందిని బండ్లు తో పాటు కుంకుమ, ఎద్దుల బండ్లు జాతరకు చేరుకోవడంతో ట్రాఫిక్ సమస్య పోలీసులుకు సవాల్ గా మారినట్లు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆధ్వర్యంలో రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్ లక్కిరెడ్డిపల్లె సీఐ కృష్ణంరాజు నాయక్, ఎస్సై డి శోభ లు జాతరకు కేటాయించిన ప్రత్యేక బందోబస్తుతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ సమస్య లేకుండా క్లియర్ చేయడం తో భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందుకు సాగారు. ఆలయం ప్రాంగణం పరిధిలోని ఆలయం చుట్టూ చాందిని బండ్లను మంగళ వాయిద్యాలు నడుమ వివిధ రకాల బాణాసంచా పేలుడు భక్తులను కనువిందు చేసేలా మెరిమెట్లు కొలిపే కాంతులతో అలరింపజేసాయి. రెండు రోజులపాటు అమ్మవారికి మొక్కులు ఉన్న లక్షలాదిమంది భక్తులు బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించారు. చాందిని బండ్ల ఎదుట ఏర్పాటు చేసిన కోలాటం, చెక్కభజన, భక్తులను ఎంతగానో అల్లరింపజేశాయి. జాతరలో ఏర్పాటుచేసిన జబర్దస్త్, రేలారే రేలా, డాన్స్ ప్రోగ్రాములతో యువత కేరింతలు కొడుతూ ఉత్సాహంగా సందడి చేశారు. గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు లు జాతరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా హిందూ ధర్మ ప్రచారక్‌ల ఆధ్వర్యంలో టీమ్లను ఏర్పాటు చేసి అమ్మవారి దర్శనాన్ని కల్పించడానికి ఎక్కడికి అక్కడ వారిని ఏర్పాటు చేసుకుని సామాన్య భక్తుల కు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చొరవ చూపారు.దాతలు సహకారం తో లక్కిరెడ్డిపల్లె జర్నలిస్టుల ఆధ్వర్యంలో భక్తులకు రెండు రోజులపాటు ఉచితంగా నీళ్లు,మజ్జిగ ప్యాకెట్లను అందజేయడం పట్ల ఆలయ కమిటీ నిర్వాహకులు సిబ్బంది వారిని అభినందించారు. అమ్మవారి మూల విరాట్ తోపాటు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూలను తీసుకువచ్చి విశేషాలంకరణ చేయించిన ఉపాధ్యాయులు శివశంకర్రెడ్డిని అలంకరణ కు సహకరించిన దాత కడప సూర్య ఆసుపత్రి వైద్యులు దినకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తోపాటు రాయచోటి మురళి కోచింగ్ సెంటర్, నందిని కోచింగ్ సెంటర్ వారు జాతరకు వచ్చే భక్తులకు ఉచితంగా నీళ్లు మజ్జిగ ప్యాకెట్లు అందజేయడానికి వారి వంతు ఆర్థిక సహాయాన్ని అందజేయడంతో వారిని ఆలయ కమిటీ ప్రత్యేకంగా అభినందించారు. చాగల గుట్టపల్లె గంగమ్మ దేవత అమ్మవారిని మధ్యాహ్నం రెండు గంటల సమయం నుండి ఆలయ ప్రాంగణంలోని ఆరుబయట మండపంలో కి తీసుకురావడంతో అమ్మవారి



దర్శనం కొరకు భక్తులు ఎగబడ్డారు. సాయంకాలం ఐదు గంటల సమయం నుండి సాంప్రదాయబద్ధంగా చాగలగుట్టపల్లి గంగమ్మ దేవత అమ్మవారికి పూజారులైన ఆదిమూలం వంశీయులు చంద్ర, గంగయ్య, రెడ్డిశేఖర్ లు ప్రత్యేక పూజలు నిర్వహింపచేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి చాగలగుట్టపల్లె అమ్మవారి పూజారులైన పళ్ళు రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అమ్మవారి తెలుగు ప్రయాణంలో దారి పొడవున యధావిధిగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పిస్తూ పుట్టినిల్లు అయిన చాగుట్టగుట్టపల్లెకు గంగమ్మ దేవత ఉత్సవమూర్తిని చేర్చడంతో మైల తిరుణాల పరి సమాప్తం అయింది. గొల్లపల్లె గంగమ్మ దేవత అమ్మవారిని దాగిరి బుట్ట ఉంచి చీకటి సమయంలో నరకమార్గం ద్వారా పుట్టింటికి ఉత్సవమూర్తిని చేర్చడంతో జాతర ముగిసింది. మూడు రోజులపాటు జరిగిన గంగమ్మ జాతర కు అన్ని ఏర్పాట్లు చేసుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించేందుకు సహకరించిన మండలస్థాయి అధికారులకు, ఆలయ కమిటీ నిర్వాహకులకు, సహకరించిన దాతలకు పేరుపేరునా ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు మదన్ మోహన్ లు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.



### రాయలసీమ నలుమూలల నుండి బండలాగుడు పోటీలలో పాల్గొన్న పోటీదారులు

జాతరను పురస్కరించుకొని బండలాగుడు పోటీలను ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు.మంత్రి సోదరుడు టిడిపి నాయకులు లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొని టిడిపి నాయకులు మదన్ మోహన్ తో కలిసి బండలాగూడు పోటీలను ప్రారంభించారు. పోటీలలో గెలుపొందిన వారికి మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా మొదటి బహుమతి రూ. ఒక లక్ష, రెండవ బహుమతిగ రూ. 80 వేలు నగదును లక్ష్మీప్రసాద్ రెడ్డి అందజేశారు. బండలాగుడు పోటీలను తిలకించడానికి పెద్ద సంఖ్యలో యువత స్థానికులు మహిళలు పోటీ పడ్డారు.





## మామిడిలో ఫ్రూట్ కవర్లు వాడటం లాభదాయకం

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** తేనె మంచు పురుగు నివారణ తప్పనిసరి ఉద్యాన శాఖ సిఫారసు చేయబడిన సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి. బుధవారం సిద్ధవటం మండలంలోని కనుమలోపల్లి,మాధవరం,వెలుగుపల్లి, జంగాలపల్లి,సిద్ధవటం,వంతటిపల్లి గ్రామాలలోని మామిడి,కర్బూజ,కళింగర పంటలను క్షేత్ర స్థాయిలో ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి సందర్శించి పలు సూచనలు చేసారు.కర్బూజ,కళింగర పంటలు పూత పిందె దశలో ఉన్నందున పోటాష్,కాల్షియమ్ నైట్రేట్,బోరాన్ ఎరువులు డ్రిప్ ద్వారా అందచేయాలని మరియు ముచ్చ కుళ్ళు తెగులు,వైరస్ తెగులు నివారణకు తోటలో పసుపు మరియు నీలం రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా రసం పీల్చే పురుగుల నివారణకు తప్పనిసరిగా రోజుల లోపు ట్రేసర్ లేదా ఎక్సపోనుస్ ఏ 0.3 మి.లి వేప నూనెతో కలిపి పిచికారీ చేయాలనీ తెలిపారు.మామిడి పూత నుండి పిందె ఏర్పడే దశలో ఉన్నందున మరియు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో తేనెమంచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు.తేనెమంచు పురుగు నివారణకు బుప్రోఫుజెన్ంఎసిఫేట్ ఏ 1 గ్రా సాఫ్ ఏ 2 గ్రా లేదా హెక్సకోనజోల్ ఏ 1 మి.లి, ఇసాబియోన్ ఏ 1మి.లి లి నీటికి కలిపి తప్పనిసరిగా పిచికారీ చేసుకోవాలి.పూత లేదా పిందె రాలటం అరికట్టడానికి ప్లానోఫిక్స్ ఏ 0.25 మి.లి లి నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు.మామిడిలో ఫ్రూట్ కవర్ల వినియోగాన్ని మామిడి రైతులకి తెలియచేసారు.ఫ్రూట్ కవర్ల వాడకం వలన చీడపీడల నుండి సంరక్షించుకుని నాణ్యమైన కాయను పొందవచ్చని తెలియచేసారు.మామిడి ఫ్రూట్ కవర్ల కొరకు మామిడి రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని తెలియచేసారు.

## బ్యాలెట్ పేపర్‌పై ఎన్నికలు నిర్వహించాలి

### - మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి ఆరోపించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఒక్కో నియోజకవర్గంలో 29వేల కు పైగా ఓట్లు కలిశాయని, అద్భుతమైన ఫలితాలకు ఇదే కారణం అని . ప్రముఖ పరిశోధనాత్మక వెబ్సైట్" ద వైర్"విశ్లేషత్మక కథనం బయటపెట్టారు. మొదటి నుండి ఈ ఎన్నికలపై పలు రాజకీయ పార్టీలు, ప్రజలు, మేధావులు,అందరూ అనుమానాలను వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం. ఇప్పుడు ఆధారాలతో సహా ప్రచురించిన పరకాల ప్రభాకర్ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కు సలహాదారునిగా ఉండేవారు. ప్రస్తుతం ఆయనే రుజువులతో సహా చెప్పడంతో సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకొని దోషులకు కఠినంగా శిక్షపడేలా చేసి, మరల ఎన్నికలు నిర్వహించినప్పుడే ప్రజాస్వామ్యంలో గౌరవం, విలువ పెరుగుతుందన్నారు. ఈ.వి.ఎం ల ద్వారా ఏమైనా చేయొచ్చు అనేది ఇప్పుడు స్పష్టంగా అర్థం అవుతున్నది. ప్రపంచంలోనే అమెరికా,యూరప్ దేశాలు రష్యా జపాన్ వంటి అన్ని దేశాల్లో బ్యాలెట్ పేపర్ పై ఎన్నికలు నడుపుతూ ఉంటే మనదేశంలో ఈ.వి.ఎం.ల ద్వారా ఓట్లు నడపడం వల్ల ఇలా చేయొచ్చు అనేది ఇప్పుడు స్పష్టమవుతున్నది. ప్రజాస్వామ్యం నవ్వుల పాలు కావడం జరుగుతుందని ప్రజలు తిరుగుబాటు చేసే అవకాశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

# లంకమల క్షేత్రంలో రూ.14.20 లక్షల ఆదాయం..

### - లంకమల దేవస్థానం చైర్మన్ బీరం చంద్రశేఖర్ రెడ్డి

### - బద్వేల్ మండల క్లస్టర్ ఇంచార్జ్ బిజి వేముల రామచంద్రారెడ్డి





**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బద్వేల్ మండలం లోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ లంకమలేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కే. విజయమ్మ మార్గదర్శకత్వంలో, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కే. రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏడాది ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. స్వామివారి పట్ల భక్తులు చాటుకున్న అచంచలమైన భక్తి, ఆలయ ఆదాయ వివరాల్లో ప్రతిబింబిస్తోంది.

**ఆదాయ వివరాలు:**

ఉత్సవాల సందర్భంగా ఆలయానికి మొత్తం రూ. 14,20,000 ఆదాయం చేకూరింది. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి భక్తులు చదివించినసదింపుల రికార్డు స్థాయిలోజిల్లాలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో కేవలం సదింపుల ద్వారానే రూ. 5,06,935 లభించింది నిర్వాహకులు తెలిపారు.స్వామివారి దర్శనం చేసుకునేందుకు భక్తులు టికెట్ల ద్వారా రూ. 1,23,360, హుండీ ద్వారా రూ. 2,37,478,తలనీలాల ద్వారా రూ. 1,40,000, మరియు టెంకాయల వేలం ద్వారా రూ. 38,000 ఆదాయం లభించగా, భక్తులు 29 గ్రాముల బంగారాన్ని స్వామివారికి సమర్పించారు.

**అధికార యంత్రాంగం - కమిటీ సభ్యుల అద్భుత సహకారం:**

ఈ ఉత్సవాలు ఇంతటి ఘనవిజయానికి కారకులైన వివిధ శాఖల అధికారులకు రితేష్ రెడ్డి మరియు ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా: జిల్లా అధికారుల సంయుక్త కృషితోనే ఇంతటి ఆదాయం గుడికి వచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

ఇందుకు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ నచికేతన్ సెల్కే విశ్వనాథ్ , డి.ఎఫ్.ఓ వినీత్ కుమార్, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ , బద్వేల్ ఆర్.డి.ఓ చంద్రమోహన్, రూరల్ సి.ఐ కృష్ణయ్య , అర్బన్ ఎస్.ఐ కొండారెడ్డి , ఎమ్మార్వో ఉదయభాస్కర్ రాజు , ఎఫ్.ఆర్.ఓ నయీమ్ ఆలీ , సిద్ధవటం ఎఫ్.ఆర్.ఓ కళావతి , ఎక్సైజ్ డిపార్ట్మెంట్, బద్వేల్ ఎం.పి.డి.ఓ మల్లేశ్వరి , చీజజ సభ్యులు మరియు మెడికల్ డిపార్ట్మెంట్ అధికారులు ఈ ఉత్సవాల విజయవంతానికి ఎంతగానో సహకరించారని దేవస్థానం చైర్మన్ బీరం చంద్రశేఖర్ రెడ్డి, బద్వేల్ మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బిజివేముల రామచంద్రారెడ్డి మరియు కమిటీ సభ్యుల పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం వల్లే ఈ అపూర్వ విజయం సాధ్యమైంది. మన బద్వేల్ నియోజకవర్గంలోని ఈ పుణ్యక్షేత్రం ఇంతటి వైభవాన్ని సంతరించుకోవడంగర్వకారణమని, భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ క్షేత్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణంతో రైతులకు ఎంతో ఉపయోగం..

### - సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి...




**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల పరిధిలోని కుక్కరాజుపల్లి వద్ద ప్రభుత్వం ఏపీఐఐసీ ఏర్పాటు చేసి ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి రెండు మాసాల క్రితం భూసేకరణ చేపట్టారు. ఈ భూ సేకరణ పై స్థానిక రెడ్డి కోట, కుక్కరాజు పల్లె పంచాయతీలకు చెందిన కుక్క రాజు పల్లి దళితువాడ, పర్ల గొల్లపల్లి, ఈర్లవాండ్లపల్లి, రెడ్డి కోటకు చెందిన బిసి, ఎస్సీ వర్గాలకు చెందిన రైతులు తమకు జీవనాధారమైన భూములు ఇవ్వమని గత రెండు మాసాల క్రితం కడప-మదనపల్లి జాతీయ రహదారిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. తమ భూములు లేకుంటే మేము జీవనాధారం కోల్పోతామని ఆత్మహత్యే శరణ్యమని బాధిత రైతులు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులకు లిఖిత పూర్వపు ఫిర్యాదులతో వారి దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ విషయమై గురువారం తాసిల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఏపీఐఐసీ భూముల రైతులతో మరోమారు భూములకు పరిహారం చెల్లింపు విషయమై సమీక్ష జరిపారు. నేను కూడా ఓ రైతు బిడ్డ నే మీకు న్యాయం చేయడానికి వచ్చానని రైతుల భూములకు పరిహారం సకాలంలో అందడంలో సహకరిస్తామని, ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం జరిగితే పలు కంపెనీలు నిర్మాణం జరిగి అభివృద్ధి జరుగుతుందని తద్వారా మీ పిల్లలకు ఉద్యోగ అవకాశాలు, స్థానికులకు ఉపాధి అవకాశాలు వస్తాయని రైతులు పెద్ద మనసుతో ఆలోచన చేయాలని నచ్చ చెప్పారు. రైతులు మా పెద్దల నుండి మా ప్రాణం తో సమానంగా చూసుకుంటున్న మా భూములను ఇచ్చేది లేదని తమ వాదన వినిపించి ససేమిరా అన్నారు. అయితే ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి ప్రారంభోత్సవం కూడా చేయడం జరిగింది. మొత్తం 46ఎకరాలు ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి గుర్తించి సర్వేకి ఆదేశించారు. ఈ భూముల విషయమై ఇప్పటికే ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చిందని రైతులు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆలోచించాలని ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణంతో మంచి జరుగుతుందని మరోమారు రైతులను కోరినా వారు వినిపించుకోలేదు. ఇక సబ్ కలెక్టర్ మీ మంచి కోసం నేను చెప్పేది చెప్పాను ఇక మీ ఇష్టం అని చెప్పి సమావేశం ముగించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులు, కుక్కరాజుపల్లి, రెడ్డి కోట కు చెందిన రైతులు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అవార్డుకు ఎంపికైన జర్నలిస్ట్ వెంకట సుబ్బారెడ్డి..

బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేలు మండలం ఎత్తి రాజు పల్లె గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మరియు అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకట సుబ్బారెడ్డి వాజ్ పేయి అద్వాని సేవా సంస్థ వ్యవస్థాపకులు పాలకొలను పీరారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 22 ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా స్వచ్ఛందంగా నిరంతరం సమాజంలో చేస్తున్నటువంటి సేవలను గుర్తించి వారికి ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరుమీద అవార్డ్స్ అందించడం జరిగిందని



తెలిపారు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి భారతరత్న ఇవ్వాలని ఆయన రాష్ట్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత 20 సంవత్సరాల నుండి జర్నలిస్టుగా, అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేస్తున్న వెంకటసుబ్బారెడ్డికి ప్రథమ స్వాతంత్రసమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 2026 అవార్డుకు ఎన్నిక కావడం జరిగిందన్నారు ఈసందర్భంగా నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛందంగా సమాజంలో చేస్తున్న సేవలను గుర్తించి నాకు స్వాతంత్ర్య సమరయోధుడు అయిన నరసింహారెడ్డి పేరు మీద అవార్డు అందించినందుకు నాకు చాలా ఆనందంగా, సంతోషంగా ఉన్నాదని తెలిపారు. వాజ్పేయి అద్వానీ సంస్థ వ్యవస్థాపకులు పాలకొలను పీరారెడ్డికి, అదేవిధంగా నాకు ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

# వైకాపా సంస్థాగత కమిటీల డిజిటలైజేషన్ వేగవంతం చేయండి

- రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి సూచనలు
- యర్రాతివారిపల్లెలో మూడు నియోజకవర్గాల ప్రతినిధులతో సమావేశం
- హాజరైన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ వెల్లడి



**మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ :** వైఎస్సార్సిపి గ్రామ, మండల, మున్సిపల్ వార్డు సంస్థాగత కమిటీల డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి మిథున్ రెడ్డి సూచించారు. గురువారం పుంగనూరు నియోజకవర్గం, సదుం మండలం, యర్రాతివారిపల్లిలో మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల సమన్వయకర్తలు, కమిటీల మండల, గ్రామస్థాయి పరిశీలకులతో కమిటీల ఏర్పాటు,డిజిటలైజేషన్ కార్యక్రమాలపై రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి మిథున్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథరెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి,నిస్సార్ అహమ్మద్,చింతల రామచంద్రారెడ్డి, తిప్పారెడ్డి, హరీష్ రెడ్డి,ఇక్బాల్ అహమ్మద్, శ్రీనాథ్ రెడ్డి,అనీషా రెడ్డి,మనుజా రెడ్డి,జింకా చలపతి హాజర య్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి మిథున్ రెడ్డి మాట్లాడారు. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గంలో సుమారు 2 నెలల పాటు రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి కమిటీలను రూపొందించిన సమన్వయకర్తలు, పరిశీల కులకు అభినందనలు తెలిపారు. రూపొం దించిన కమిటీల ప్రక్రియ డిజిటలైజేషన్ చేయాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆర్గనైజింగ్ సెక్రటరీల సేవలను డిజిటలైజేషన్ కోసం ఉపయోగించుకోవాలన్నారు.ఈ నెలాఖరు లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. సమన్వయకర్తలు,పరిశీలకులు ప్రత్యేక చొరవ చూపి డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇది పూర్తయిన తర్వాత ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డులు అందజేస్తామని వివరించారు.కమిటీలలోపాటు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ,మహిళ,యువజన,ఐటీ విభాగాలను నియమించామని పేర్కొన్నారు.ప్రస్తుతం ఆ కమిటీల్లో ఉన్న వారి ఫోటోలు సేకరించి డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్యలు ఏర్పడినా తమను సంప్రదించాలని సూచించారు.

**మదనపల్లె నియోజకవర్గంలో 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి..**

ఈ సందర్భంగా మదనపల్లె నియోజకవర్గంలో జరిగిన రచ్చబండ కార్యక్రమాలు, సంస్థాగత నిర్మాణంపై వివరాలు వెల్లడించారు. మదనపల్లె నియోజకవర్గంలో డిజిటలైజేషన్ ప్రక్రియ 50 శాతం పూర్తయిందని వివరించారు. నియోజకవర్గ స్థాయిలో మండల,గ్రామ పంచాయతీల పరిశీలకుల పనితీరును ప్రశంసించారు. నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని సంస్థాగత నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అనుబంధ విభాగాల అధ్యక్షులు,పార్టీ నాయకులు,కార్యకరలు పాల్గొన్నారు.



## ఉద్యమ సభ్యత్వం నమోదు లోగో ఆవిష్కరణ

రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ : రాజంపేట పట్టణం లోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం లోగోను రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇన్చార్జి ఎల్లటూరు శ్రీనివాసరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కానందుని, ఇందుకు ముందుగా ఈనెల 22వ తేదీన సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం జరుగుతుందన్నారు. సభ్యత్వం నుండి నాయకత్వం దిశగా నడిపించాలా జనసేన ఉద్యమి సభ్యత్వ కార్యక్రమం సిద్ధాంతాలకు ఆకర్షితులై సమాజంలో మార్పు కాంక్షించే ప్రతి ఒక్కరు ఉద్యమి అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన పార్టీ నాయకులు. .....

## గ్రామ స్టేజీల వద్ద ఆర్టీసీ బస్సుల నిలుపుదలకు చర్యలు చేపట్టండి

**- డిఎం శ్రీలతకు వినతి**



మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు నుండి కడప రూట్ లో వెళ్లే ఆర్టీసీ బస్సులు ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు కుమ్మరి కొట్టాల్ గ్రామ స్టేజి వద్ద నిలుపుదల చేయకపోవడంతో విద్యార్థులు, ఆ స్టేజీ నుండి వెళ్లే గ్రామాలు , కుమ్మరి కొట్టాల్, బక్కాయపల్లి, బి.కొత్తపల్లి, తిప్పాయిపల్లి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ ఆధ్వర్యంలో మైదుకూరు ఆర్టిసి డిపో డిఎం శ్రీలత కు వినతి పత్రం సమర్పించారు. ఈ సమస్య పై రమణ మాట్లాడుతూ ఉదయం సమయంలో బస్సులు నిలుపుదల లేకపోవడంతో స్కూల్ కి వెళ్లే విద్యార్థులు, ఆసుపత్రులకు వెళ్లే ప్రజలు, ప్రభుత్వ కార్యాలయలకు వెళ్లే ఉద్యోగులు చాలా ఇబ్బంది పడుతున్నారని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సమస్య పరిష్కరించకపోతే రైతు సేవా సమితి నాయకత్వంలో గ్రామాల ప్రజలు విద్యార్థులతో కలిసి ఆర్టీసీ బస్సులను నిలుపుదల చేసి నిరసన కార్యక్రమం చేపడతామని రమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు చొక్కశీ సంజీవ రాయుడు, సమితి మైదుకూరు పట్టణ అధ్యక్షుడు కానగూడూరు రామ్మోహన్, సమితి సభ్యులు ఓబులకొండు సుబ్బరాయుడు, పసల పుల్లయ్య, కుమ్మరి కొట్టాల గ్రామ నివాసి వాగ్దాండం శివ శంకర్, బక్కాయపల్లి గ్రామ నివాసి ములపాకు నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కులవర్ధన్ మృతదేహానికి పోస్ట్ మార్టం పూర్తి

**- మున్సిపల్ సిబ్బందికి అప్పగించిన పోలీసులు**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : చిన్నారి రిషికప్రియ హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు కులవర్ధన్ చెరువులో శవమై తేలిన సంగతి తెలిసిందే.మృతదేహాన్ని బుధవారం మదనపల్లె మార్చురీకి తరలించిన పోలీసులు పోస్ట్ మార్టం ప్రక్రియను పూర్తి చేశారు.కాగా బుధవారం ఉదయం నుంచి గురువారం సాయంత్రం వరకు మృతదేహం కోసం కుటుంబ సభ్యులు కానీ,బంధువులు కానీ,స్నేహితులు కానీ ఎవరూ ముందుకు రాకపోవడంతో మృతదేహాన్ని మార్చురీలోనే భద్రపరిచారు.ఇక మృతదేహం కోసం ఎవరు ముందుకు రాకపోవడంతో గురువారం సాయంత్రం పోలీసులు మృతదేహాన్ని మున్సిపల్ సిబ్బందికి అప్పగించి అంత్యక్రియలు నిర్వహించారు.



## అత్యంత శక్తి సంపన్నుడు... మరాఠ యోధుడు ఛత్రపతి

**- విశ్వబ్రాహ్మణ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి ప్రశంసలు**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అత్యంత శక్తి సంపన్నుడు, మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ అని విశ్వబ్రాహ్మణ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి పేర్కొన్నారు.గురువారం పట్టణం చిత్తూరు బస్టాండ్ సర్కిల్ నందు మరాఠ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ అభివృద్ధి సంఘం డైరెక్టర్,టీడీపీ సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి హాజరయ్యారు.ముందుగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ శివాజీ మహారాజ్ శత్రు దుర్భేధ్యమైన 300 కోటలను నిర్మించాడని,తన ధర్మాన్ని పూజిస్తూ,ఇతర ధర్మాలను గౌరవించడం ప్రజలకు నేర్పించడని,తన రాజ్యంలో అష్టప్రదాన మంత్రులను నియమించడం,చౌత్,సర్దేశ్ ముఖి పన్నుల విధానం ఏర్పాటు చేసి,బలమైన గూఢచార వ్యవస్థను నియమించి,నౌకాదళం ఏర్పాటు చేసి,ప్రజలను జనరంజకంగా పరిపాలించాడని,అనేక యుద్ధాలు గెరిల్ల పోరాటం చేసి విజయం సాధించాడని,శివాజీ మహారాజ్ పరిపాలన విధానము,లౌకికవాదము,పరమత సహనము,స్త్రీలను గౌరవించడం,వీరత్వము,నేటికీ ప్రజలందరికీ ఆదర్శనీయమని కొనియాడారు.శివాజీ పాలలను ఆదర్శంగా తీసుకుని కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనను అందిస్తోందని వెల్లడించారు.

## సమయపాలన పాటించి రేషన్ పంపిణీ చేయాలి

**- తాసిల్దార్ సయ్యద్ అహ్మద్.**

కలికిరి మేజర్ న్యూస్: సమయపాలన పాటించి రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయాలని తాసిల్దార్ సయ్యద్ అహ్మద్ తెలిపారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు మండలంలోని రేషన్ డీలర్లను సమావేశపరిచి, ప్రతి ఒక్క రేషన్ కార్డుదారులకు సకాలంలో బియ్యాల పంపిణీ చేసి సమయపాలన పాటించి ప్రతి ఒక్క రేషన్ కార్డు దారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, తూకాలలో పొరపాటు లేకుండా పంపిణీ చేయాలని సూచించారు. మార్చి 31 తేదీ లోపల ఆథరైజేషన్ రెన్యువల్ ను తప్పనిసరిగా చేసుకోవాలని, ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు సమయపాలన పాటించి పంపిణీ చేయాలని, 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేయాలని వీటిలో ఎటువంటి అవకతవకలు చేయరాదని ఈ సందర్భంగా రేషన్ డీలర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ డి టి విజయ్ కుమార్ రెడ్డి, మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



## చత్రపతి వీర శివాజీ మహారాజ్ జయంతి



లింగాల మేజర్ న్యూస్:- చ్ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని బుధవారం లింగాల మండల వ్యాప్తంగా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో స్వాభిమానానికి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. విదేశీ ఆక్రమణల మధ్య హిందవ స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం దేశభక్తికి ఆదర్శమని అన్నారు. చిన్న వయస్సులోనే ఆయన తల్లి జైజబాయ్ ఇచ్చిన దేశభక్తి, ధర్మనిష్ఠ బోధనలు శివాజీని గొప్ప నాయకుడిగా తీర్చిదిద్దాయని వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు శివాజీ జీవిత చరిత్రపై ప్రసంగాలు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.శివాజీ మహారాజ్ పరిపాలనలో ప్రజల భద్రత, న్యాయం, మహిళల గౌరవం, ధర్మ పరిరక్షణకు ఇచ్చిన ప్రాధాన్యం నేటి తరానికి మార్గదర్శకమని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీఆర్వోలపై పని ఒత్తిడి తగ్గించాలి

### – వీఆర్వోల సంఘం మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి




కలికిరి మేజర్ న్యూస్: వీఆర్వోలపై పని ఒత్తిడి తగ్గించాలని ఏపీ వీఆర్వోల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కలికిరి తహసీల్దారు కార్యాలయం ఎదుట ఏపీ వీఆర్వోల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ, సర్వే అధికారులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ఒత్తిడితో అనారోగ్యానికి గురవుతున్నారని, రెవెన్యూతోపాటు పలు సర్వేలు, అదనపు విధులు కేటాయిస్తుండటంతో సర్వర్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దారు సయ్యద్ అహ్మద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ప్రసాద్ రెడ్డి, నరేంద్ర, దశరథ,శిల్ప కుమారి, గౌరీ, సర్వేయర్లు శరత్,పవన్,సలీం పాల్గొన్నారు.

# సమత సమాజ స్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్

### – కొనియాడిన బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు

మదనపల్లె,మేజర్ న్యూస్ : భారతదేశంలో చారిత్రక నేపథ్యం,వీరోచిత చరిత్ర కలిగిన సమత స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన 396వ జయంతి ఉత్సవాల్లో బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు పేర్కొన్నారు.బహుజన సేన ఆధ్వర్యంలో పటణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో గురువారం ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాలతో పెద్దఎత్తున ర్యాలీ చేపట్టి ఊరేగించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బాస్ అధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ ఒక వర్గానికి కాకుండా,దేశానికి సంబంధించిన నాయకుడని,ముస్లిం వర్గానికి వ్యతిరేకులు కాదని,తన రాజ్యంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమంతోపాటు తన సైన్యంలో 60 శాతం ముస్లింలను అంగరక్షకులను ఏర్పాటు చేసుకొని వారి పట్ల తన విశ్వాసాన్ని ప్రదర్శించారన్నారు.అనంతరం జనసేన పార్టీ రాయలసీమ కన్వీనర్ రాందాస్ చౌదరి మాట్లాడుతూ యుద్ధ సమయంలో స్త్రీలు,పిల్లల పట్ల ఎవరైన ఇబ్బందికరంగా ప్రవర్తిస్తే వారికి కఠిన శిక్షలు వేసేవారని,మతసామరస్యాన్ని పాటించిన ఏకైక చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు.మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శనం మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మొదటిగా చత్రపతి శివాజీ జయంతిని నిర్వహించి,కవిత గానం



చేసి,సత్యశోధకు సమాజ్ ద్వారా మహారాష్ట్రలో పల్లెపల్లెకు తిరిగి చత్రపతి శివాజీ గొప్పతనాన్ని,పరిపాలన దక్షతను తెలియజేశారన్నారు. 1927 మార్చి 10న చత్రపతి శివాజీ మహారాజ్ సమాజ్ ను సందర్శించిన డాక్టర్ అంబేడ్కర్ గొప్ప ప్రతిజ్ఞ పూని,మహత్ చెరువు పోరాటాన్ని కొనసాగించారని గుర్తు చేశారు.మనుధర్మ సిద్ధాంతాలను బద్దలు కొట్టాడని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మరాఠ సంఘ నాయకులు వినుతా బాయ్,సంగీత భాయ్,లలిత,బాబురావు, ప్రశాంత్,ఆటో సూరి,ఈశ్వర్ రావు,అహ్మద్, మహమ్మద్,నూరు అలామ్,చైతన్యసంస్థ ఆనందన్,వాల్మీకి సంఘం పులి శ్రీనివాసులు, బహుజనసేన నాయకులు భాను ప్రకాష్,రాఘవేంద్ర యాదవ్,రెడ్డి శేఖర్,బాస్ నాయకులు కృష్ణ,శశి,తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునయనాలతో నివాళులర్పించిన టీడీపీ, జనసేన నేతలు

### – తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు

ఒంటిమిట్ట, మేజర్ న్యూస్;తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కీర్తిశేషులు మామిడి శ్రీనివాసులు మరణం పార్టీ శ్రేణులను విషాదంలో ముంచెత్తింది. గురువారం రాజంపేట నియోజకవర్గ పరిధిలోని చిన్న కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన ఆయన పెద్దకర్మ కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గ టీడీపీ నాయకుడు మేడ విజయ శేఖర్ రెడ్డి (పెద్దబాబు)తో పాటు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. జనసేన సమన్వయకర్త అత్తిగారి కృష్ణ, మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య తదితరులు శ్రీ మామిడి శ్రీనివాసులు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మామిడి శ్రీనివాసులు గారు పార్టీ అభివృద్ధి కోసం, ప్రజాసేవ కోసం చేసిన కృషిని నేతలు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. గ్రామాభివృద్ధి, పార్టీ బలోపేతం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన నిబద్ధత చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి అకస్మాత్తు మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన నేతలు వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఏ సమయంలోనైనా తామున్నామని



భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, దత్తాత్రేయులు, బొబ్బిలి రాయుడు, నిత్యానంద రెడ్డి, యనమదాల, కిరణ్ కుమార్, అయ్యవారయ్య తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. గ్రామస్థులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కీర్తిశేషులు మామిడి శ్రీనివాసులు సేవలను స్మరించుకుంటూ అశ్రు నయనాలతో నివాళులర్పించారు.